మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 6 - జూన్ - 2026 : పేజీలు 8

# త్వరితగతిన ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**డి. హీరేహాల్ జూన్5 మనంన్యూస్ :** ఆర్ఆర్ఆర్ కింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డి.హీరేహాల్ మండలం హులికల్ గ్రామం వద్ద మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఆర్ఆర్ఆర్ (రిపేర్స్ రెన్నోవేషన్ అండ్ రెస్టోరేషన్) పథకం కింద

మిగతా 2లో

# చదువుకుంటే సరికాదు.. సభ్యత,సంస్కారం ఉండాలి



- పరిటాల కుటుంబం పేరు ఉచ్చరించందే పొద్దు గడవదా...?
- వైసీపీ నేతల వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సునీత సైకిల్ ర్యాలీ
- రూ.7.50కోట్లతో నిర్మించిన బిటి, సీసీరోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత
- పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు

**ధర్మవరం అర్బన్ జూన్ 5 మనంన్యూస్ :** చదువుకుంటే సరిపోదని.. సభ్యత, సంస్కారం కూడా తెలిసి ఉండాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు వైసిపి నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత చురకలం టించారు. కనగానపల్లి మండలంలోఅభివృద్ధి పనులను ప్రారంభించారు. తూముచెర్ల, గుంత పల్లి, సి.ఎన్ కోట గ్రామాలలో 90లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే కనగానపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలోని తగరకుంట గ్రామం నుంచి వయా తూము చెర్ల సీ.ఎన్.కోట గ్రామాల మీదుగా రంగంపేట క్రాస్ వరకు నిర్మించిన బీటీ రోడ్డు, కల్వర్టును ఆమె ప్రారం భించారు.గ్రామానికివచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు,

మిగతా 2లో



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 5 మనంన్యూస్:** పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం, కాలుష్య నియంత్రణను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణంలో శుక్రవారం అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు దశాబ్దాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కాలుష్య సమస్య ప్రపంచ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు. పర్యావరణంపై అవగాహన పెంపొందించడం, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, నాణ్యమైన జీవనానికి అవసరమైన అలవాట్లను పెంపొందించడం ప్రతి ఒక్కరు కర్తవ్యంగా స్వీకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు కట్టుబడి ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరారు. మొక్కలు నాటడం ఎంత అవసరమో, వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి వ్యక్తితనఇంటితో పాటు పరి సరాలు, గ్రామాలు, పట్టణాలను పరి శుభ్రంగా ఉంచినప్పుడే కాలుష్యాన్ని సమర్థవంతంగా తగ్గించగల మన్నారు. ప్రస్తుతం తాగే నీరు, తినే ఆహారం,

మిగతా 2లో



# ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరగాలి

✦ స్నేహపూర్వకంగా వ్యవహరించండి ✦ టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన



**ధర్మవరం అర్బన్ జూన్ 5 మనం న్యూస్ :** ప్రజలకు పోలీసు వ్యవస్థపై మరింత విశ్వాసం కలిగేలా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పోలీసు అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల స్వీకరణ విధానం, వాటి పరిష్కారానికి తీసుకుంటున్నచర్యలపై ఆరా తీశారు. చట్టం, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత వేగం, పారదర్శకతతో వ్యవహరించాలని అధి కారులకు సూచించారు. ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడువారికి భరోసా కలిగేలా, సానుకూల దృక్పథం తో స్పందించాలని చెప్పారు. ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలు పెంపొందించుకోవడం ద్వారా పోలీసు వ్యవస్థపై విశ్వాసంపెరుగుతుందని పేర్కొన్నారు.అనంతరంశాంతిభద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలపై టూ టౌన్,రూరల్‌సీఐలు,ఎస్సైలు సిబ్బందితో సమీక్షనిర్వహించారు. నేరాల నియంత్రణ, ప్రజా భద్రత, ఫిర్యాదులపరిష్కారంలోసమర్థ వం తంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.



# ఆగని కాలుష్యం..! అధికారుల నిర్లక్ష్యం..!



- లేపాక్షి చెరువులో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- చెత్త కుప్పలను తలపించేలా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి చిన్న చెరువు

**లేపాక్షి, జూన్ 05 మనం న్యూస్:** గ్రామ ప్రజలకు నీటి వనరుగా, పశువులకుఆధారంగా ఉన్న లేపాక్షి చిన్న చెరువు ప్రస్తుతం తీవ్రమైన కాలుష్యానికి గురవుతోంది. గ్రామంలోని కొందరు చికెన్ షాపుల నిర్వాహకులు చికెన్ వ్యర్థాలు, అంతర్భాగాలు మరియు ఇతర చెత్తను నేరుగా చెరువులో పడేయడంతో చెరువు నీరు కలుషితమవుతోందని

మిగతా 2లో



# ప్రజలను నట్టేట ముంచిన ఎన్‌డిఏ ప్రభుత్వం

– ప్రభుత్వంపై వ్యతిరేకంగా వైసిపి నాయకులు నిరసన



**కుందుర్పి జూన్ 5 మనంన్యూస్ :** ప్రజలను నట్టేట ముంచిన ఎన్డిఏ ప్రభుత్వం అని వైసిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం ప్రజలను నట్టేట ముంచిన ఎన్‌డిఏ ప్రభుత్వం అని వెన్నుపోటు దినోత్సవంగా వైసిపి పార్టీ,, అధిష్టానం ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కుం దుర్పిలో స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను కూటమి ప్రభుత్వం నట్టేటా ముంచిందని ధ్వజమెత్తారు. ఆర్థిక వ్యవస్థను అదో పాతాళంలోకి నెట్టారని విమర్శించారు . రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పని చేసేలా పయనించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబించే వ్యతిరేక విధానాలను ఎండ గడతమన్నారు. వైసిపి పార్టీ ప్రజల పక్షాన ప్రజల కోసం ఎల్లప్పుడూ పోరాడడానికి వైసిపి పార్టీ సిద్ధంగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు , కార్యకర్తలు ఆ పార్టీ సానుభూతి పరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఆగని కాలుష్యం..!అధికారుల నిర్లక్ష్యం..!

గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెరువులో పడేసిన వ్యర్థాల కారణంగా దుర్వాసన వెదజల్లడమే కాకుండా, నీటి నాణ్యత కూడా దెబ్బతింటోందని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితి వల్ల చేపలు, జలచరాలు నష్టపోయే ప్రమాదంఉండటంతో పాటుప్రజలఆరోగ్యానికికూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పర్యావరణ పరిరక్షణ నిబం ధనలను ఉల్లంఘిస్తూ చెరువులో వ్యర్థాలు వేస్తున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి ఇదివరకే ఈ చెరువు గురించి పలు పత్రిక మాధ్యమాలలో ప్రచురితం అయినప్పటికీ ఎటువంటి మార్పు కనబడడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## త్వరితగతిన ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలి

చేపట్టిన ట్యాంక్ నిర్మాణాన్ని, పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణాన్ని తొం దరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. జలధార కార్యక్రమం కింద లింక్ ఫీడర్ చానల్స్ పనులు అన్నీ కూడా చేపట్టాలని ఆదేశిం చారు. ఇందులో అధికారులు, రైతులు కూడా భాగ స్వామమై పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ డిఈ గీతాలక్ష్మి, మార్కెట్‌యార్డ్‌చైర్మన్ హనుమంతరెడ్డి, తహసీల్దార్, ఎంపిడిఓ, మైనర్ ఇరిగేషన్ జెఈలు, ఎండబ్ల్యుఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.



## అదనపు ఎస్పీకి ఎమ్మార్పీఎస్ అభినందన



**అనంతపురం, జూన్ 5 మనంన్యూస్ :**
అనంతపురం జిల్లా అదనపు సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా నూతనంగా నియ మితులైనా మహబూబ్ భాషా కి శుక్రవారం ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లయ్య ఎగ్గిడి ప్రత్యేక హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పీల్చే గాలి కూడా కాలుష్య ప్రభావానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణపై అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యక్తి కనీసం 10 నుంచి 20 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ "తల్లి పేరుతో ఒక మొక్క" అనే నినాదంతో దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం విస్తృత కార్యాచరణ చేపడుతోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలన్నారు.

2014-19 కాలంలో "రాయదుర్గం హరిత స్వర్గం" కార్యక్రమం కింద రాయదుర్గం నియోజకవర్గంలో సుమారు 7.50 లక్షల మొక్కలు నాటిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో భారీ స్థాయిలో మొక్కల పెంపక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు నుంచి జూలై నెలాఖరు వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటే ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, క్లస్టరు ఇంఛార్జీలు పోరాళ్ల పురుషోత్తము, ఇనాయత్, మాజీ కౌన్సిలర్లు కడ్డిపూడి మహబూబ్ బాషా, బండి భారతి ,పైతోట రామంజి,వేణు,కరెన్న, కొండాపురం శ్రీనివాసులు, పూజారి శివ ,కెడిమి తిప్పేస్వమి,ఎల్లప్ప,మల్లికార్జున,కావలి రవి తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటే సరికాదు.. సభ్యత, సంస్కారం ఉండాలి

ప్రజలు ఘన స్వాగతం పలికారు. మొత్తం 6.60కోట్లతో నిర్మించిన, 14 కిలోమీటర్ల బిటి రోడ్డు, కల్వర్టులను ఆమె ప్రారంభించారు. ఇంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కనగానపల్లి మండలం తూముచర్ల గ్రామంలో ఆమె సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ నాయకులు, అధికారులు, మహిళలతో కలసి భారీ సైకిల్ ర్యాలీ జరిగింది. ఇంధన పొదుపు, పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగించాలని అవగాహన కల్పిస్తూ ఈ ర్యాలీ సాగింది. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇంధన వాహనాలు పక్కనపెట్టి.. అప్పుడప్పుడు అయినా సైకిల్ తొక్కాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మరోవైపు గొడ్డలి పార్టీ నాయకులు వెన్నుపోటు అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకే కాకుండా సొంత కుటుంబ సభ్యులకు కూడా ఎవరు వెన్నుపోటు పొడిచారో అందరికీ తెలుసునన్నారు. సొంత తల్లి చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపిన చరిత్ర వారిదన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు కొందరు వైసిపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యల మీద కూడా ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 125 కోట్ల రూపాయలతో రోడ్లు వేశామన్నారు. కేవలం ఒక రోడ్ల విషయంలోనే ఇంత ఖర్చు చేసినట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎక్కడ ఏ సమస్య ఉందని చెప్పినా..వెంటనేనిధులుతీసుకొచ్చి వాటి నిర్మాణాలుచేపడుతున్నట్లు వివరించారు. కొంతమందికి పరిటాల పేరు ఉచ్చరించందే పొద్దు గడవదని.. వారు ఆ పేరు వాడితేనే పత్రికల్లో వార్తలు వస్తాయని ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నార న్నారు. అలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఎవరు పట్టించుకోవద్దన్నారు. పరిటాల కుటుంబం గురించి ఎవరేం మాట్లాడినా.. ప్రజలకు వాస్తవాలు తెలుసునన్నారు. కేవలం అభివృద్ధి, సంక్షేమం అందించాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఈరోజు ఈ ప్రాంతంలో పచ్చని పంటలు కళకళలా డుతున్నాయంటే...ఆరోజుహంద్రీనీవా నీరు తీసుకురావడం వల్లనే సాధ్యమైందన్నారు. రైతులు వారి పిల్లలు సంతోషంగా ఉండాలని.. అదే తమ అభిప్రాయం అన్నారు. ఎవరు గొడవలకు వెళ్ళొద్దని సూచించారు.అలాగేవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులంతా సాగుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఏ ఒక్క ఎకరం కూడా బీడు కనిపించకుండా పంటలు వేయాలన్నారు. విత్తన పంపిణీ కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్,మండలకన్వీనర్ పోతలయ్య,పాల్గొన్నారు.

# పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ (సర్ ) నిర్వహణ చేపట్టాలి

– డిఆర్ఓ మలోలా

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 05 మనం న్యూస్ :**
ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని, ఖచిత్వంతో కూడిన పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ (సర్ ) నిర్వహణ ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోలా పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్‌మాధ్యమం ద్వారా జిల్లాలోని ఈఆర్ఓలు మరియు ఎఈఆర్ఓ, ఈడిటిలు, బిఎల్ఓలకు సర్-2026 ప్రక్రియపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మరియు డిప్యూటీ ఎలక్షన్ అధికారి మలోలా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత కృషి జరుగుతోందని పేర్కొన్నారు. ఓటర్ల మ్యాపింగ్‌లో ప్రతి విషయం పారదర్శకంగా విధులను నిర్వర్తించాలని తెలియజేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి జూన్ 5 నుంచి 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని.. ఆపై జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్‌వోల ద్వారా ఇం టింటి సర్వే జరుగుతుందని వివరించారు. అర్హు లను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతో పాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగావలసవెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు.బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే సమయంలో బీఎల్‌వోలు తమ వద్ద తగినన్ని ఫారం-6, 7, 8 తదితరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం గరిష్టంగా 1200 మంది ఓటర్లకు మాత్రమే పరిమితం కావాలని.. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల ప్రతినిధు



లతో సమావేశమై నిబంధనల ప్రకారం హేతుబద్ధీకరణ జరగాలన్నారు. ఈ సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. ఎన్ని మోరేషన్ పబ్లికేషన్ ఆఫ్ డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ క్లీన్ అండ్ అబ్జెక్షన్స్ డిస్పోజల్ ఫైలింగ్, నోటీసు పంపడం వాటి డిస్పోజలు మరియు ఫైనల్ వాటర్ జాబితా ప్రచురణ ఈ ప్రక్రియ అన్ని గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. 2002 -05 ఓటర్ల జాబితాను మరియు 2025 ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచుకొని మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యగేశ్వరి దేవి, ఎన్నికల సెక్షన్ డిటి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఐ ఎపి రాష్ట్ర కమిషనర్‌కు ఘన సన్మానం

**కుందుర్పి జూన్ 5 మనంన్యూస్ ;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార ఆర్,టి,ఐ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిషనర్, గాజుల, ఆదెన్న కు కుందుర్పి గ్రామానికి ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం విచ్చేసినారు. ఈక్రమంలోనే ఆర్టిఐ కమిషనర్ వారికి స్థానిక ఆర్డిటి కళ్యాణ మండపంలో కుందుర్పి మండల ఆర్డిఐ నాయకులు కమిషనర్ కు పూలమాలలు వేసి దుశాలువకప్పి ఘనంగా సత్కరించారు.తద్వార ఆయనకు గౌరవాధ్యక్షులు ,బి కే ,గోపాల్ , మండల అధ్యక్షులు గాజుల, శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు మల్లయనూర్ ఈరన్న, కార్యదర్శి, శివ మూర్తి , కోశాధికారి ,జి ,గోవిందరాజులు , రామదాసు , దాసరి కృష్ణ , మహిళా ఆర్డిఐ నాయకురాలు ,కవిత , చిరు తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు



# కేసీఎల్‌బి3 క్రికెట్ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయి...

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం జూన్ 5 మనంన్యూస్:** కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేసిఎల్ బి3 క్రికెట్ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని, స్నేహభావాన్ని పెంపొందిస్తున్నాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్‌కు తొలి కాంగ్రెస్సేతర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన పేరుపై ప్రతి ఏటా కాలవ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రోఫీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డీ.హీరేహాల్ మండలం సోమలాపురం గ్రామంలో శుక్రవారం సోమలాపురం, కల్యం జట్ల మధ్య జరిగిన పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా మే 28న ప్రారంభమైన ఈ పోటీల్లో యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటుండడం ఎంతో ఆనందదాయకమన్నారు. డీ.హీరేహాల్ మండల వ్యాప్తంగా 28 జట్లు పాల్గొనగా కల్యం మరియు సోమలాపురం జట్లు నేడు మండల స్థాయి పోటీలో తలపడినట్లు తెలిపారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీలో సోమలాపురం జట్టు విజేతగా నిలిచిందని, విజేతలతో పాటు రన్నరప్ జట్టుకు కూడా అభినందనలు తెలిపారు. గెలుపొందిన జట్టుకు ఎన్టీఆర్ ట్రోఫీతో పాటు రూ.20 వేల నగదు మరియు రన్నర్ గా నిలిచిన జట్టుకు రన్నర్ ట్రోఫీతో పాటు రూ.10 వేల నగదు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభ గ్రామ స్థాయికే పరిమితం కాకుండా నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.మండల స్థాయిలో ఎంపికైన ఆరు జట్ల మధ్య రాయదుర్గంలో తుది పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జట్లకు ప్రత్యేక ట్రోఫీలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ తరహా క్రీడా పోటీలు యువత మధ్య స్నేహపూర్వక వాతావరణాన్నిపెంపొందించడంతో పాటు గ్రామీణ క్రీడాకారులకు గుర్తింపు తీసుకువస్తా యన్నారు. యువతకు ఇలాంటి అవకాశాలు మరింత ఎక్కువగా కల్పిస్తే... వారు జీవితంలో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు.గత రెండేళ్లుగా కాలవ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని, ఈ ఏడాది వరుసగా మూడోసారి పోటీలను నిర్వహించడం అభినందనీ యమని కొనియాడారు. ఎన్టీఆర్ ట్రోఫీ తనదేనన్న ఉత్సాహంతోఈపోటీల్లో అనేక మంది క్రీడాకారులు పాల్గొంటుండటం సంతోషకరమ న్నారు. రాయదుర్గం ప్రాంత యువతకు తమ ప్రతిభను చాటుకునే వీలుగా భవిష్యత్తులో ఇలాంటి క్రీడా పోటీలు మరింత విస్తృతంగా నిర్వహిం చాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కాలవ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి , ఎంపిటిసి మల్లికార్జున, మంజు ,దొడగట్టా రామంజి, అంగడి రాజశేఖర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.





# ఎంఆర్పీఎస్ నాయకుడు రఘు తండ్రి శ్రీరామప్ప మృతి

### - నివాళులు అర్పించిన వైసిపి శ్రేణులు గోవర్ధన్ రెడ్డి,ఈరలక్కప్పలు



**మడకశిర,జూన్ 05,మనంన్యూస్:** మడకశిర మండలం జిల్లెడగుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు ఎం ఆర్ పీ ఎస్ నాయకుడు రఘు తండ్రి శ్రీరామప్ప మృతి చెందగ సమాచారం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర ఎస్ఇసి సభ్యుడు వైసిగోవర్ధన్ రెడ్డి,మడకశిర వైసిపి ఇంచార్జీ ఈరలక్కప్ప, తదితరులు కలసి శుక్రవారం మృతుని నివాసం చేరుకుని మృత దేహంనకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు.అయన పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని వారు దేవుడిని ప్రార్థించి కోరుకున్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోవైసిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, పంచాయతీ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, పంచాయతీ రైతు సంఘం అధ్యక్షుడు లక్ష్మినారాయణగౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్,నాయకులు హరేసముద్రం లక్ష్మీనారాయణ, విశ్వనాథ్ గౌడ్, శ్రీనివాస రెడ్డి,కృష్ణారెడ్డి,ఎం బి హనుమంతు, మారుతి, కృష్ణ, నరసింహప్ప, మదన్ మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజులోపు సమస్యలు పరిష్కరించాలి... అధికారులకు ఆదేశాలు




- వరుసగా మూడవ శుక్రవారం రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల
- ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం
- పాల్గొన్న ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**రాయదుర్గం జూన్ 05 మనం న్యూస్ :** మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో వరుసగా మూడవ శుక్రవారం ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మొదటివారం 36 అర్జీలను స్వీకరించడం జరగగా, రెండవ వారం 28 అర్జీలను స్వీకరించడం జరగగా, ఈరోజు మూడవ శుక్రవారం 22 అర్జీలను ప్రజల నుంచి ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఇందులోభాగంగా ఏ రకమైన అర్జీలు వచ్చాయి అనేది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిడిఓ, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో అర్జీల పరిష్కారంపై ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, వరుసగా మూడు వారాల పాటు వచ్చిన సమస్యలన్నీ వచ్చే వారం రోజుల్లోపు ఖచ్చితంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమేలక్ష్యంగాపనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# గుడిబండ తుమ్మల మారమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు...



**గుడిబండ జూన్ 5 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన మడకశిర ముద్దు బిడ్డ శ్రీ గుండుమల తిప్పేస్వామి కి రాజ్యసభ సీటు రావాలని గుడిబండ లోని తుమ్మల మారమ్మ దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుడి బండ మండలంతెలుగుదేశంనాయకులు సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, న్యాయవాది శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మార్కెట్ యార్డ్ జయన్న, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు, షబ్బీర్. మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ,బూదిపల్లి జయరాం, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్, రవి స్వామి, మాజీఎంపిటిసి పురుషోత్తం రాజన్న మాజీ డీలర్ మోపురుగుండు సత్యప్ప, రామంజి,జనార్ధన్, శ్రీరామప్ప,మల్లికార్జునప్ప, హనుమంత రాయప్ప, జగదీష్ , టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# మనబడిమన భవిష్యత్తు పనులు వేగవంతం చేయాలి

- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- జిల్లా స్థాయి సమీక్షలో విద్యాశాఖ అధికారుల ఆదేశాలు

**ధర్మవరం అర్బన్ జూన్ 5 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో "మనబడిమన భవిష్యత్తు" కార్యక్రమం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తచెరువులో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఈ మేరకు సూచనలు చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణయ్య , ఏపీసీ (డిప్యూటీ కలెక్టర్) వెంకటేశులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపీసీ వెంకటేశులను జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు స్వాగతించి సన్మానించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కను అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.సమావేశంలోజిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. జిల్లాలోని 340 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిం చారు. పాఠశాల స్థాయిలో అంచనాలు సిద్ధం చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచిం చారు. ప్రధానంగా మైనర్, మేజర్ మరమ్మతులు, రన్నింగ్ వాటర్ సదుపాయంతో మరుగుదొడ్ల నిర్మా ణం, విద్యుదీకరణ,డ్యూయల్ డెస్కుల ఏర్పాటు, భవనాల పెయింటింగ్,వరండాలకు పార్టిషన్ ఏర్పాటు, తాగునీటిసౌకర్యం, అదనపు తరగతి గదుల నిర్మాణం వంటి పనులను ప్రాధాన్య క్రమంలో చేపట్టాలని ఆదేశించారు.పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులుకల్పించడంద్వారా విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం"మనబడిమనభవిష్యత్తు" కార్యక్రమాన్ని అమలుచేస్తోందనిఅధికారులుపేర్కొన్నారు.ఈ సమావేశంలోఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయరామ్, సీఎంఓ హరి ప్రసాద్ , ఏఎస్ఓ పనిశర్మతో పాటు మండల విద్యాశాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.



# పర్యావరణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మొక్కలు నాటిన ఏడీఏ శ్రీనివాసులు

**బత్తలపల్లి, జూన్ 5 మనంన్యూస్:** భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పశువర్ధక శాఖ ఏడిఏ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరిం చుకొని తన కార్యాలయ ఆవరణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కాలానుగుణంగా చెట్లు లేక కాలుష్యం పెరిగిపోతుందన్నారు. కావున ప్రతి ఒక్కరం కూడా మొక్కలు వాటిని సంరక్షిస్తే ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనవచ్చన్నారు. కావున అందరం ఇంటి ఆవరణంలో బయట ప్రాంతాలలో ఐదు మొక్కలు చొప్పున నాటాలని సూచించారు. ప్రధానంగా ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావడంతో సంరక్షణ సులభంగా ఉంటుందని పేర్కొన్నారు. సిబ్బంది మారుతి, నాగరాజు, రాము, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



# శ్రీ ద్యామలాంభ దేవికి విశేష పూజలు



**అమరాపురం,జూన్ 05,మనంన్యూస్:** కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా,తాలూకా హిరేగుంటనూరు గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర ఇంటి దేవత అయిన శ్రీ ద్యామలాంభదేవికి అధిక జేష్ఠ మాసం సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు మంజునాథ్, మనోజ్ స్వామిలు తెలిపారు.ఉదయం అమ్మ వారికివివిధఅభిషేకములు జరిపి, పంచామృతభిషేకం,కుంకుమర్చనలు,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానోహం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకుచెందినవివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిటాల సునీత, శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్‌శాఖ అధికారులు

### నూతన బాధ్యతల స్వీకరణ సందర్భంగా శుభాకాంక్షలు



**ధర్మవరం అర్బన్ జూన్ 5 మనంన్యూస్** : రామగిరి, కనగానపల్లి, అనంతపురం రూరల్ మండలాల విద్యుత్‌శాఖ సహాయ ఇంజినీర్లుగా (ఏఈలు) నియమితులైన అధికారులు శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను, ధర్మవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.వెంకటాపురం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రామగిరి ఏఈగా నియమితులైన ఉదయ్ కుమార్ రెడ్డి,కనగానపల్లి ఏఈ రవితేజ, అనంతపురం రూరల్ ఏఈ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.వారితోపాటుసత్యసాయి జిల్లా విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శివరాం , చెన్నేకొత్తపల్లి సర్కిల్ ఏడీఈ లక్ష్మీనారాయణ , పరమేష్ తదితరులు హాజరయ్యారు.ఈసందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు ఎమ్మెల్యేపరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడంతో పాటు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది.అధికారులు తమ పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు మృతి

**రాయదుర్గం జూన్ 5 మనంన్యూస్:** విద్యుత్ షాక్‌కు గురై తండ్రి కొడుకులు మృతి చెందిన విషాధ ఘటన నియోజకవర్గం లోని గుమ్మగట్ట కర్రిసూరయ్య దొడ్డి వద్ద చోటు చేసుకుంది. అక్కడి వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా బొమ్మక్కపల్లికి చెందిన ఆనంద్ తన కుమారుడు తేజ బోరు రిపేరి పనులు చేసుకుంటూజీవనంసాగించేవారు.అయితేరోజులాగానేశుక్రవారం కర్రి సూరయ్యదొడ్డి వద్ద పైపులు దించుతుండగా విద్యుత్ వైర్లు తగిలి షాక్ కు గురైనట్టు తెలిపారు.గమనించిన అక్కడి వారు చికిత్స నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్దారించారు.





# అమ్మ పేరిట మొక్క నాటి పచ్చని విప్లవానికి శ్రీకారం

▪ ధర్మవరంలో 10 వేల మొక్కల నాటకం లక్ష్యం ▪ పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్య సాధన: మంత్రి సత్యకుమార్



**ధర్మవరం అర్బన్, జూన్ 5, మనంన్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం బస్టాండ్ ఆవరణలో తమ మాతృమూర్తి శ్రీమతి నాగుభాయ్ పేరిట మొక్కను నాటి పచ్చని విప్లవానికి శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన “ఏక్ పేడ్ మాకే నామ్“ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరిట ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, ప్రజారోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. చెట్ల పెంపకం ద్వారా స్వచ్ఛమైన గాలి, మెరుగైన జీవావరణం, ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని తెలిపారు.

10 వేల మొక్కల నాటకం...ధర్మవరం నియోజకవర్గంలో అటవీ శాఖ, మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో 10 వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. కదంబ వృక్షాలతో పాటు పండ్ల మొక్కలను ప్రజలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ప్రాంగణాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇంధన పొదుపుపైనా దృష్టి పర్యావరణపరిరక్షణలోభాగంగా ఇంధన వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైకిల్ ప్రయాణాన్ని స్ఫూర్తిగా తీసుకుని అవసరం లేని కాన్వాయ్ ఖర్చులను తగ్గించడం ద్వారా ఇంధనాన్ని పొదుపు చేయాలని సూచించారు.

యోగాంధ్రకు శ్రీకారం...ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా “యోగాంధ్ర“ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగాలు వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందస్తు ఆరోగ్య సంరక్షణ (ప్రివెంటివ్ వెల్నెస్)కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.అన్నివర్గాల ప్రజలు యోగా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

జూన్ 21న మెగా యోగా వేడుక... ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా జూన్ 21న విజయవాడలో ముఖ్యమంత్రి సమక్షంలో 25 వేల మందితో భారీ యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈకార్యక్రమంద్వారా ఆరోగ్య వంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి బాటలు వేయనున్నట్లు తెలిపారు.“ప్రతి ఇంటా ఒక మొక్క... ప్రతి మనిషిలో ఆరోగ్య చైతన్యం“ అనే లక్ష్యంతో ముందుకు సాగుదామని మంత్రి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య,ఫారెస్ట్ఆఫీసర్ మల్లికార్జున, పెనుబోలు విజయ్ భాస్కర్, హరీష్ బాబు, డోల రాజారెడ్డి పోతుకుంట రాజు, పోతుల నాగేపల్లి రాజశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పచ్చని చెట్లు పెంచి పోషించాలి

▪ ఘనంగా రొళ్లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ▪ హాజరైన చైర్మన్ గురుమూర్తి ఎంపీపీ సుమ



**రొళ్ల,జూన్ 05,మనంన్యూస్:** ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కను పెట్టి పచ్చని చెట్లను పెంచి పోషించాల్సిన అవసరం దంతైనా ఉందని మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి,ఎంపీపీ శ్రీమతి సుమ నాగరాజులు తెలిపారు. వారితో పాటు ఎంపిడిఓ శ్రీనివాస్ రావు,ఉపాధి హామీ పథకశీ ఎపిఓ తిమ్మప్ప తదితరులు కలసి మండలకేంద్రమైన రొళ్ల ఎంపీడీఓ కార్యాలయం ఆవరణం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలలో వారు పచ్చని మొక్కలను పెట్టి నీరు పోశారు.ఈ సందర్బంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగారాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సైకిల్ మీద ప్రయాణం చేసి ఎంపీడీఓ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి చెట్లు నాటటడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు ఒక మొక్కను పెట్టి నీరు పోసి పెద్ద వృక్షంగా పెంచి పోషించాల్సిన అవస్య కత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్డీ సుధాకర్,ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది,ఉపాధి హామీ పథకం సిబ్బంది,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎచ్.ఎం.ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడిని పరామర్శించిన కేతిరెడ్డి

### కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే



**ధర్మవరం అర్బన్, జూన్ 5 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని శివరాంనగర్‌కు చెందిన చందమూరి రాజగోపాల్‌రెడ్డి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా మాజీ కౌన్సిలర్ కేతా లోకేష్, భాష ఇళ్ల వద్దకు వెళ్లి ఆయన పరామర్శించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచిస్తూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అవసరమైతే తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, చాంద్ బాషా, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2026 సబ్సిడీ వేరుశనగ కోసం నమోదు చేసుకోండి

▪ మండలానికి 2400 క్వింటాళ్ళు కేటాయింపు ▪ రైతు సేవకేంద్రాలలో నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోండి ▪ ఎఓ మంజునాథ్

**అనరాపురం,జూన్ 05, మనంన్యూస్:** 2026 ఖరీఫ్ లో వేరుశనగ పంట సాగు చేసే రైతులు ప్రభుత్వ రాయితీ వేరుశెనగ విత్తనకాయలు కోసం మండలంలోని రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో నగదు కట్టి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా అమరాపురంమండలవ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ అమరాపురం మండలంలోని రైతులందరికీ ఖరీఫ్ 2026 సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు అయన తెలిపారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు అమరాపురం మండలానికి 2400 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలను ప్రభు త్వం కేటాయించడం జరిగింద న్నారు. కావున వేరుశనగ పంట సాగు చేసే రైతులందరూ కూడా తమ పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రం అధికారులను కలిసి విత్తనకాయలు కొరకు తమ పేరును నమోదు చేసుకుని, ముందుగానే డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగ అయన కోరారు. వేరుశెనగ విత్తన కాయలు



రైతు సేవ కేంద్రాలకు వచ్చిన వెంటనే సంబందించిన రైతులకు రాయితీ విత్తన కాయలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎఓ కోరారు.1కేజీ విత్తన పూర్తి ధర రూ 102 కాగా,ప్రభుత్వ రాయితీ రూ 40-80 పోను రైతు తన వాట రూ 60-20 ప్రకారం చెల్లించాలన్నారు. క్వింటాల్ పూర్తి ధర రూ 10,200, ప్రభుత్వ రాయితీ రూ 4080,పోగా రైతు రూ 6120చెల్లిం చాలన్నారు. 30కేజీల బస్తా రూ 3060 ఉండగా రాయితీ రూ 1224 పోగా రూ 1836 డబ్బులు చెల్లించి విత్తన కాయలను కొనుగోలు చేయాల్సిందిగా ఎఓ మంజునాథ్ కోరారు.

# ఉప్పరపల్లెలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**అనంతపురం జూన్ 05 మనంన్యూస్:** ఉప్పర పల్లి గ్రామ పంచాయతీలో ఘనగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు మరియు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ఉప మండల అభివృద్ధి అధికారి (డూప్యూటీ ఎంపీడీఓ ) వెంకట్ నాయుడు పాల్గొని ప్రతి ఒక్కరు కూడా మీ ఇంటి దగ్గర కానీ, తోట దగ్గర కానీ మరియు వివిధ ప్రదేశాలలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని గ్రామ ప్రజలకు తెలియజేశారు, అదే విధంగా గ్రామ సభ నిర్వ హించి గ్రామ ప్రజలకు అవసరమైన తాగు నీరు, స్ట్రీట్ లైట్స్ మరియు శానిటేషన్ తదితర విష యాలుపైన చర్చించడమైనది. ఈ సమావేశం నందు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా





చుడాలనిఆదేశించడమైనది. పంచాయతీ కార్యాల యం నందు ప్రజలు, సిబ్బంది తో కలిసి మొక్కలు నాటడం జరిగింది, పంచాయతీ కార్మికు లకు యూనిఫామ్, షోప్ లు, కొబ్బరి నూనె వస్తువు లు ఇవ్వడంజరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, పంచా యతీ సిబ్బంది,ఎంపీటీసీసభ్యులు రామలక్ష్మమ్మ ,శ్రీరామ్ లు,ఆపరేటర్శివ,రాము తదితరులు. పాల్గొన్నారు.

# గవిసిద్దేశ్వర స్టీల్ ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్



**రాయదుర్గం జూన్ 5 మనం న్యూస్:** మండలంలోని బి.ఎన్.హల్లి గ్రామం వద్దనున్న ఎమ్ /ఎస్ గవి సిద్దేశ్వర స్టీల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా గవి సిద్దేశ్వర స్టీల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ మొత్తం 22.26 ఎకరాల్లో విస్తరించి ఉండగా, పరిశ్రమ గురించి వివరాలను, సమగ్ర సమాచారాన్ని ఏపీపీసీబీ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు వివ రించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీబీ పర్యావరణ ఇంజనీర్ ఎం. శశికళ, తహసీల్దార్ హరికుమార్, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ సోల్జర్స్‌గా ఎదుగుతాము...విద్యార్థులు

**రాయదుర్గం జూన్ 5 మనంన్యూస్** : కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రము, ఎన్‌సిసి , ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు రాయదుర్గం అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాయదుర్గం రేంజ్ ఆఫీసర్ జి.దామోదర్ రెడ్డి హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంచిన విద్యార్థిని విద్యార్థుల పర్యావరణ స్పృహను అభినందించారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు మరియు విద్యార్థిని ,విద్యార్థులు మరియు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు టేకు, బాదామి, అంజూరు మొక్కలు మరియు పూల మొక్కలు నాటారు. అలాగె ఎన్ సి. సి. క్యాడెట్లు కళాశాల అంతర ఉద్యానవనాన్ని పరిశు భ్రం చేసి మొక్కలకు పాదులు చేసి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకున్నారు. అంతేకాకుండా పట్టణమునందు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన పర్యావరణ పరిరక్షణను చాటి చెప్పే సైకిల్ ర్యాలీలోను, మొక్కలు నాటే కార్యక్రమంలోనూ ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో వృక్షశాస్త్ర అధ్యాపకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిలో చెట్లు మనకు చేకూరుస్తున్న ప్రయోజనాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. రాయదుర్గం ఫారెస్ట్ రేంజ్ బీట్ ఆఫీసర్ బి ఆంజనేయులు మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని విద్యా ర్థులు మంచి పర్యావరణ స్పృహను కలిగి ఉన్నారని, ఇది అభినందనీయమని, మీరందరూ గ్రీన్ సోల్జర్స్ గా ఎదగాలని కోరారు. ఎక్కడైనా ఎవరైనా చెట్లను నరుకుతూ ఉంటే దాన్ని అడ్డుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి కోదండరాములు , డి . నారాయణ మరియు కామర్స్ అధ్యాపకులు లక్ష్మీ నారాయణ, వృక్ష శాస్త్ర అధ్యాపకుడు చంద్రశేఖర్ తదితరులు మాట్లాడుతూ




పర్యావరణ పరిరక్షణ మన అందరి ధ్యేయం కావాలని , మన ప్రాణాలను నిలిపే ఆక్సిజన్ ను అందించడమే కాకుండా, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో చెట్లు ప్రధానమైన పాత్ర వహిస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని , విద్యార్థులు మాట్లాడుతూ ఒక చెట్టు 100 మంది స్నేహితులతో సమానమని, వాటిని కాపాడడానికి గ్రీన్ సోల్జర్స్ గా ఎదు గుతామని సభాముఖంగా తెలియజేశారు. తదనంతరము కళాశాల నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ గా వెళ్లి మానవహారం ఏర్పాటు చేసి పర్యా వరణ పరిరక్షణ –మనకు రక్ష , పర్యావరణాన్ని కాపాడుదాం – కాలుష్యాన్ని నివారిద్దాం అంటూ నినాదాలు చేశారు. పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల వృక్షశాస్త్ర విభాగ విద్యార్థిని, విద్యార్థులు, మరియు ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి సహదేవుడు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి దామోదర్ రెడ్డి , బీట్ ఆఫీసర్ బి .ఆంజనేయులు , వృక్ష శాస్త్ర అధ్యాపకులు ఏ ఎస్. విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.నారాయణ జి. కోదండరాములు , అధ్యాపకులు ఎమ్. లక్ష్మీనారాయణ , చంద్రశేఖర్, గోవర్ధన్ , ప్రశాంత్ , బోధనేతర సిబ్బంది చందన్ , అస్లాం , ఎన్సిసి క్యాడేట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణవాయువు కోసం చెట్లను పెంచాలి

### ఆడిట్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ జి. భార్గవ్



**చిలమత్తూరు, జూన్ 05, మనం న్యూస్** : మానవ మనుగడకు అవసరమైన ప్రాణవాయువు ఆక్సిజన్ సమృద్ధిగా లభించాలంటే చెట్లను పెంచాలని ఉమ్మడి అనంతపురం జిల్లా మార్కెట్ విలువలు మరియు ఆడిట్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రారు జి. భార్గవ్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ ఎం. దామోదరంతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్సిజన్ లేకుండా మానవుడు జీవించలేడని, అందువల్లే చెట్లను ఎక్కువ మొత్తంలో పెంచాలని సూచించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో చెట్లను అమానుషంగా, కర్కశంగా నరికి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను నరకడం వల్ల ఓజోన్ పొర క్షీణిస్తోందని, తద్వారా పర్యావరణ సముతుల్యం దెబ్బ తింటోందని చెప్పారు. చిల మత్తూరు సబ్ రిజిస్ట్రార్ దామోదరం మాట్లా డుతూ.. చెట్లను నరికి వేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడుతుందని హెచ్చరించారు. చెట్లు లేకుంటే ప్రజలు కలు షితమైన గాలి పీల్చి తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి అనంతపురం జిల్లాల మార్కెట్ విలు వలు ఆడిట్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, శేఖర్, స్థానిక సిబ్బంది శ్రీలక్ష్మి, గోవిందరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు బోయ వెంకటేష్‌కు ఘన నివాళి

### మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి



**గోరంట్ల, జూన్ 5 మనంన్యూస్** : గోరంట్ల మండలంలోని గంగంపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షుడు బోయ వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి గురువారం వారి స్వగృహానికి వెళ్లి బోయ వెంకటేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పార్టీ కోసం వెంకటేష్ అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### 'జాగృతి పచ్చ తోరణం' ముఖ్య అతిథులుగా సిఐ రాజు, ఎంపీడీవోతెదేపా నాయకులు..

**కూడేరు జూన్ 5( మనంన్యూస్):** స్థానిక మండల కేంద్రంలోని కూడేరులో మండల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని దిగ్విజయంగాచేశారు. "స్వచ్ఛ కూడేరు"లో భాగంగా "జాగృతి పచ్చ తోరణం" కార్యక్రమాన్ని అత్యంత సందర్భంగా జమ్మి చెట్టు సెంటర్ నుండి శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం దాకా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారంచుట్టారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథు లుగాకూడేరు సిఐరాజు,మండల అభివృద్ధి అధికారి కుల్లాయ్ స్వామి, మండల అటవీ అధికారి మాధవి మండల ఉపాధి అధికారిపోలేరయ్య, పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అభివృద్ధి ప్రత్యేక అధికారులు, జాగృతి ఫౌండేషన్ సభ్యులు గ్రామ మండలతెదేపానాయకులు పెద్దఎత్తున పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఐరాజుమాట్లాడుతూ"ప్రకృతినికాపాడు కోవడం మన కర్తవ్యం. పచ్చని చెట్లను నాటడం, వాటినిసంరక్షించడం మనందరి కనీసబాధ్యత"అని పిలుపునిచ్చారు. ఎంపి డీఓ. కుల్లాయి స్వామి మాట్లాడుతూ: "పర్యావరణసమతుల్యతదెబ్బతిన కుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. చెట్లను పెంచే విషయంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలిఅని కోరారు. చివరగా,నాటినమొక్కలనుసంరక్షిస్తామనిప్రతిఒక్కరూ ప్రతినబూనారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జాగృతి ఫౌండేషన్ సభ్యు లకు, గ్రామ పెద్దలకు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## కాపునాడు మండల అధ్యక్షుడిగా శేషయ్య నియామకం



**చెన్నేకొత్తపల్లి జూన్ 5 మనంన్యూస్ :** కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికంటి మహేష్ , కాపునాడు రాయలసీమ ఇన్చార్జ్ పూల పాండు రంగయ్య ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి మండల కాపునాడు అధ్యక్షునిగా శేషయ్య ను నియమించారు. ఈ సందర్భంగా శేషయ్య మాట్లాడుతూవచ్చే ఎన్నికల్లో సామాజికంగా, రాజకీయ హక్కుల కోసం బలిజలకు అధిక ప్రాధాన్యత దిశగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. శ్రీకృష్ణ దేవరాయల జయంతిని ప్రభుత్వం నిర్వహించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పేద విద్యార్థులకు మంచి చదువు , అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. బలిజల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఎన్నికకు సహకరించిన చెన్నేకొత్తపల్లి మండల బలిజ కులస్తులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అప్రాచెరువులో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



**బత్తలపల్లి, జూన్ 5 మనంన్యూస్ :** మండలం పరిధిలోని అప్పాచెరువు గ్రామంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. శుక్ర వారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగల్ విండోఅధ్యక్షుడు ఆకులేటి వీరనారప్ప పాల్గొని సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాల కోసం పచ్చదనాన్ని పెంపొందించాలనిఆయనఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముసుగు రామచంద్ర, కొండారుపల్లి నరసింహుడు, పంచాయతీ సెక్రటరీ అనిల్, పశువైద్యాధికారి, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

## అంగన్వాడి వర్కర్ల శిక్షణ కార్యక్రమం

### నవచేతన కార్యక్రమానికి శ్రీకారం



**బుక్కరాయసముద్రం జూన్ 5, మనంన్యూస్:** అంగన్వాడి వర్కర్లకు ఆర్టిఫిషి యల్ఇంటలిజెన్స్అంటే కృత్రిమ మేధస్సు గురించి మండలంలోని అంగన్వాడి వర్కర్లకు రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహించడం అయినది ఈశిక్షణలో భాగంగాఆరేళ్ల లోపు చిన్నారుల్లో అభివృద్ధి ఆలస్యాలను గుర్తించి సరైన సమయంలో లోపాలను సరిదిద్దేందుకు నవ చేతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు నవచేతన యాప్ లో భాగంగా ఐదు రకాల డెవలప్మెంట్ స్థూల సూక్ష్మ చలనాలు భాషా జ్ఞానం సామాజిక భావోద్వేగం అభివృద్ధిని గూర్చి గుర్తించవచ్చు అని తెలపడమైనది నవచేతన యాప్ లో భాగంగా బాలల హెల్త్ స్క్రీనింగ్ను క్రమబద్ధంగా నిర్వహించాలని పేర్కొన్నారు తల్లిదండ్రుల ప్రేమ, మాట, ఆటలు ,బాలల మెదడు అభివృద్ధికి అత్యంత కీల కమన్నారునవచేతనయాప్ ద్వారాతల్లిదండ్రులకుఅవగాహన పెరుగుతుందన్నారు కార్యక్రమంలో సిడిపిఓ లలితమ్మ, మెడికల్ ఆఫీసర్ ఇందిరాప్రియదర్శిని సూపర్వైజర్ కౌసల్య ,అంగన్వాడీకార్యకర్తలు పాల్గొన్నారు



# ఏపీని వినాశం నుంచి ప్రగతి పథం వైపు నడిపిస్తు

- విజయవంతంగా రెండేళ్లు సూపరిపాలన అందించిన ఘనత చంద్రబాబుదే
- ప్రజాదరణ చూసి ఓర్వలేకనే జగన్మోహన్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్
- రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ



**మడకశిర,జూన్ 05,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వినాశనం నుంచి ప్రగతి పథం వైపు నడిపిస్తు విజయవంతంగా రెండేళ్లు సూపరి పాలనను పూర్తి చేసుకున్న మన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ హృదయ పూర్వక ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసారు. మడకశిర పట్టణంలో తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అంధకా రంలో ఉన్న ఏపీకి పున జ్జీవం పోసి,అభివృద్ధి, సంక్షేమం అనే జోడెద్దుల విధానంతో సబ్బండ వర్ణాల అభ్యున్నతే మహా సంకల్పశీగా సాగుతున్న ఈ రెండేళ్ల ప్రయాణంలో ఒక చారిత్రక గట్టమ న్నారు. ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తూ నిరంతరం శ్రమిస్తున్న నాయకత్వ దార్శనీకతకు ఇదొక సజీవ సాక్ష్యమన్నారు. రాష్ట్ర నవ నిర్మానికై సాగుతున్న ఈ మహా యజ్ఞంలో కూటమి ప్రభుత్వ ఆశయ సాధనకై,నిరుపేదల అభ్యున్నతికై చంద్రన్న పడు తున్న శ్రమ ఎంతో అమోఘమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు విజయ వంతంగా పూర్తి చేసుకుందన్నారు. కూటమి పార్టీలుఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేసిన విధంగా దాదాపుగా అన్ని హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకే దక్కిం దని చైర్మన్ గుర్తుచేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర భవిష్యత్ నాయకుడు, యావగళం అధినేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతోంద న్నారు. సంక్షేమం, అభి వృద్ధిని ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని వైసీపీ పార్టీ రాష్ట్రంలో ఆ పార్టీ ఉనికి కోసం చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే దయ్యాలు వేదాలు అల్లినట్లుందని అయన ఎద్దేవా చేసారు. గత వైసీపీ హయాంలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి పోయింద న్నారు. అవినీతి పెత్తం దారి వ్యవస్థ పెరిగి పోయిం దని, ప్రతి ఒక్క శాఖలోనూ అవినీతి రాజ్యం ఏలిన విషయం ప్రజలు ఇంకా మర్చిపోలేదనే విష యంను వైసిపి శ్రేణులు గమనించాలన్నారు. ఎక్కడ చూసినా దౌర్జన్యం, రౌడీయిజం రాజ్య మేలిందన్నారు. సామాన్య ప్రజలు బతికే హక్కును కూడా లేకుండా చేశారన్నారు. మరి అలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టిన ఇంకా వైసీపీ నాయకులకు బుద్ది రాలేదన్నారు. ఇలాంటి దుర్మార్గాలు చూసిన ప్రజలు వైసీపీ పార్టీకి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. అయినా వైసీపీకిబుద్ధిరాలేదన్నారు. 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి ఒక్కరోజు కూడా ఆ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడడానికి కూడా సాహసం చెయ్యని వారు ఈరోజు కూటమి ప్రభుత్వంపై మాట్లాడే అర్హత ఆ పార్టీకి లేదన్నారు. ఏదో రెండేళ్లు వెన్నుపోటు అని మాట్లాడడానికివైసిపి నాయకులకు సిగ్గు ఉండాలని అయన ధ్వజ మెత్తారు. వెన్నుపోటు కేరాఫ్ గొడ్డలి పోటుఅనివైసిపిప్రజల్లోకివెళ్తే బాగుంటుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి పీఠం అడ్డుపెట్టుకొని వేలకోట్లు దోచుకావడానికి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ ప్రభుతంలో దోచిన సొమ్ముతో వైసీపీ పేరుతో పార్టీ పెట్టి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచింది మీరు కదా అని అయన ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రజల్లో ఆదరణ కోల్పోయిన జగన్ మోహన్ రెడ్డి నిరాశ నిస్పృహాలో ఒక కరపత్రిక లాంటి సాక్షి దిన పత్రిక ఉందని కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. వైసిపి ప్రభుతంలో ఒక్క డీఎస్సీ నిర్వహించని, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వైసిపి కూటమి ప్రభుత్వ పాలన పట్ల మాట్లాడే హక్కు కోల్పోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసిపి తర్వాత మాట మార్చినది వాస్తవం కాదా న్నారు. ఉద్యోగుల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదని చైర్మన్ తెలిపారు. టీటీడీలోకల్తీనెయ్యితో లడ్డూలు తయారు చెయ్యించిభక్తులమనోభాలకువిరుద్ధంగా అపవిత్రం చేసి మళ్లీ నీతులు వల్లిస్తుంటేదెయ్యాలు వేదాలు వల్లించినా చందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని చైర్మన్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మూడు రాజధానుల అంటూ నాటకాలు అడింది జగన్మోహన్ రెడ్డి కదా, పోలవరం ప్రాజెక్టును మూలన పడేసి , అమరావతి పై అక్కసు వెళ్లగక్కి గత ప్రభుత్వం 5 సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రజల ప్రజలపైన రూ 10లక్షల కోట్లు అప్పు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిశీదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పారదర్శ కంగా మెగా డీఎస్సీ నిర్వహించి 15 వేల పై చిలుకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి ఉద్యోగాలు ఇస్తే అది చూసి ఓర్వలేని వైసిపి శ్రేణులు ప్రస్తుతం దాదాపుగాఒకసంవత్సరం తర్వాత ఇప్పుడు డీఎస్సీ అక్రమాలు అంటూ నాటకాలు మొదలు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఇలాచెప్పుకుంటూపోతేవైసిపి అన్యా యాలు ఒక పుస్తకం కూడా తక్కువ పడుతుంద న్నారు. ఇప్పటికైనావాస్తవాలనుతెలుసుకుని డైవర్షన్ పాలిటిక్స్చేయడంమానుకోకపోతేమాత్రం రాబోయే రోజుల్లోప్రజలువైసీపీకి సరైన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమని చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

- టెట్ అర్హత మార్కులు తగ్గించి నోటిఫికేషన్ విడుదల చేయాలి
- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు రమణ రెడ్డి



**అనంతపురం, జూన్ 05, మనంన్యూస్ :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వ హించి, అర్హత మార్కులను తగ్గించి నోటిఫికేషన్ విడుదల చేయాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అనంతపురం వచ్చిన సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, జిల్లా నాయకత్వం కలిసి వినతిపత్రం ఇచ్చి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి, అర్హత మార్కులు తగ్గించి నోటిఫికేషన్ విడుదలకు విద్యా శాఖా మంత్రితో మాట్లాడి త్వరలో నోటిఫికేషన్ విడుదలకు తప్పక కృషి చేయాలని ఎస్టీయు జిల్లా శాఖ పక్షాన కోరారు. ఎమ్మెల్సీ వెంటనే స్పందించి త్వరలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ విడుదలకు తప్పక కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లా డుతూ.. నేను ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పరితపించే వ్యక్తినని ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక నోటిఫికేషన్ కు కృషి చేస్తానని ఏ ఒక్క ఉపాధ్యాయుడు అభద్రతా భవానికి గురి కావద్దని అందుకు నేను తన వంతు హామీ ఇస్తున్నానని ఎస్టీయు జిల్లా నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యా యుల కమిటీ కన్వీనర్ బి.ఫణి భూషణ్, జిల్లా నాయకులు నిట్టూరు చంద్రశేఖర రావు, ఎం.శ్రీని వాసులు, కుళ్ళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత



**బొమ్మనహాల్ జూన్ 5 మనం న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అని కావున ప్రతి ఒక్కరూ చెట్లను నాటుదాం వాటి పరిరక్షణ కై తద్పదు దామని ఎంపీపీ ముల్లంగినాగవేణి నారాయణస్వామి అన్నారు. కావున వృక్షో రక్షతి రక్షితః" కేంద్రం ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన 'అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మనహాల్ ఎంపీపీ ముల్లంగి నాగమణి. మహిళలతో కలిసి కేజీబీయు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలంలో పర్యావరణ సమతుల్యతను కాపాడు కోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు. అమ్మకు ఇచ్చే గొప్ప బహుమతి మనకు జన్మనిచ్చిన అమ్మజ్ఞాపకార్థం ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కొక్క మొక్కనైనా నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. మహిళల భాగస్వామ్యం: ఈ పచ్చదనం పెంపొందించే ఉద్యమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయడం అభినందనీయమన్నారు. ప్రకృతిని గౌర వించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భావిత రాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించగలమని ఈ సందర్భంగా నేతలు స్పష్టశీ చేశారు. టిడిపి నాయకుడు ముల్లంగి,నారాయణస్వామి. ఇంచార్జ్ఎంపీడీవో వెం కట రమణ, విద్యాధికారులు మల్లికార్జున, ఈరన్న, ప్రిన్సిపాల్ కమలమ్మ,ఉపాధిహామీఎపిఓలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సెట్ 2026లో స్టేట్ ర్యాంక్ 773 సాధించిన పేదింటి విద్యార్థిని తేజశ్విని

### 5వ తరగతి నుండి ఇంటర్ ఏపీ సెట్ స్టేట్ ర్యాంక్ వరకు ఉచిత విద్యతో



**మడకశిర,జూన్ 05,మనంన్యూస్:** ఏపీ సెట్ 2026 పోటీ పరీక్షల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన పేదింటి విద్యార్థిని తేజశ్వినికి అభినందనలు వెల్లివిరిసాయి.వివరాల్లోకి వెళితే గుడిబండ మండలం, శంకరగల్లు గ్రామానికి చెందిన గుడ్డప్ప గోవిందప్ప కుమార్తె తేజశ్విని 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు అన్ని తరగతుల్లో ఉచిత విద్య నభ్యసిస్తూ ప్రస్తుతం శ్రీ జ్యోతి పాలిటెక్నిక్ కళాశాల,కలవపాముల,ఉయ్యూరు మండలం, కృష్ణ జిల్లా.లో ఏపీ సెట్ 2026లో స్టేట్ ర్యాంక్ 773 సాధించి మడకశిర ప్రాంతానికే వన్నెతెచ్చింది.ఈ పేదింటి తేజశ్విని 5వ తరగతి నుండి ప్రతిభ విద్యార్థినిగా ఇంటర్ వరకు అన్నితరగతుల్లో కార్పొరేట్ పాఠశాల,కళాశాలలలో ఉచితశీగా విద్య ను అభ్యశించి ప్రస్తుతం ఏపీ సెట్ 2026 లో కూడా స్టేట్ ర్యాంక్ 773 మార్కులు సాధించడంపట్ల పేదింటి విద్యార్థిని తేజశ్విని మడకశిర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు అభినందించడం విశేషం.

# ఘనంగా ఎంపీపీ దంపతులను సన్మానించిన విద్యాశాఖ అధికారులు



**బొమ్మనహాల్ జూన్ 5 మనంన్యూస్** : మండలం పరిధిలోని మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వాహకుల శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కు హాజరైన మండల ఎంపీపీ ముల్లంగి నాగమణి,ఆమె భర్త ముల్లంగి నారాయణస్వామి లను విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏజెన్సీలకు శిక్షణశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముల్లంగి నాగమణి మాట్లాడుతూ విద్యార్థులకు ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. మెనూ తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలలకు అండగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్

### - ఏపీఎస్సీపిసిఆర్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసమూర్తి



**మడకశిర,జూన్ 05,మనంన్యూస్:** అనాథ బాలలకు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడుడాక్టర్ డి.శ్రీనివాసమూర్తితెలిపారు.హిందూపురంలోని బాలికా సదన్, శ్రీ సత్యసాయి సేవా సదన్ అనాథాశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు. ఆయనతోపాటుజిల్లాబాలలపరిరక్షణఅధికారి,సీడీపీఓ,డాక్టర్ కృష్ణ కృష్ణమూర్తి, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పిల్లల భద్రత, పరిశుభ్రత,విద్య,ఆరోగ్యసదుపాయాలు,పోషకాహారం, భావోద్వేగ సంక్షేమంపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగావారు చిన్నారులతో నేరుగా మాట్లాడివారిఅభిప్రాయాలు,ఆశయాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి చిన్నారి భయరహితంగా, గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ఎదగాలన్నారు. పిల్లలకు ప్రేమ, రక్షణ, నాణ్యమైన విద్య, భవిష్యత్తుపై నమ్మకం కల్పించడం మన అందరి బాధ్యతనని శ్రీనివాసమూర్తి తెలిపారు.బాలల హక్కుల పరిరక్షణలో ఏపీ ఎస్సీపిసిఆర్ తరపున నిరంతరం పనిచేస్తానని అయన తెలిపారు.



# కురిసిన ప్రతి చుక్క భూగర్భంలోకి, చెరువుల్లోకి చేరాలి

- ధర్మవరం మండలంలో చెరువుల దుస్థితి...! ▪ ముళ్లపొదల మయం.. దెబ్బతింటున్న చెరువు కట్టలు
- పాడైపోయిన చెక్‌డ్యాములు..వృథాగా పారుతున్న వర్షపు నీరు ▪ మొద్దు నిద్రలో నీటిపారుదల శాఖ అధికారులు?

**ధర్మవరం అర్బన్, జూన్ 5, మనంన్యూస్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కరువు ప్రాంతంలో కొత్త నీటి వనరులు సృష్టించడం కంటే, కురిసే వర్షపు నీటిని చెరువులు, చెక్‌డ్యాములు, ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్ల ద్వారా నిల్వ చేయడం అత్యంత సమర్థవంతమైన మార్గం. "కురిసిన ప్రతి చుక్క భూగర్భంలోకి, చెరువుల్లోకి" అనే లక్ష్యంతో పనిచేస్తే కరువు ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ధర్మవరం మండలంలోని పలు చెరువులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. చెరువుల కట్టలపై, చెరువు పరిసర ప్రాంతాల్లో విస్తారంగా ముళ్లపొదలు పెరిగి పోవడంతో కట్టల భద్రతకు ముప్పు వాటిల్లుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు చెరువుల అడుగు భాగం లోనూ ముళ్లపొదలు పెరిగిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని చెబుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ చెరువుల సంరక్షణ, మరమ్మతులపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. చెరువు కట్టలపై పెరిగిన ముళ్లపొదల వేర్లు మట్టిని బలహీనపరచే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. భారీ వర్షాలు కురిసిన సందర్భంలో కట్టలు దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.



దెబ్బతిన్న చెక్‌డ్యాములు...మండలంలోని పలు చెక్‌డ్యాములు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. మరమ్మతులు లేకపోవడంతో వర్షపు నీటిని నిల్వ చేయాల్సిన నిర్మాణాలు ప్రస్తుతం ఉపయోగం లేకుండా పోయాయి. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన నీరు నిల్వ కాకుండా నేరుగా లోతట్టు ప్రాంతాలకు ప్రవహిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.చెక్‌డ్యాములు సక్రమంగా ఉంటే భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు సాగునీటి అవసరాలకు ఉపయోగపడేదని, ప్రస్తుతం ఆ అవకాశం కోల్పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల ఆందోళన...చెరువుల్లో పేరుకుపోయిన ముళ్లపొదలను తొలగించి, కట్టలను బలోపేతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే దెబ్బతిన్న చెక్‌డ్యాములకు తక్షణ మరమ్మతులు చేపట్టి వర్షపు నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు క్షేత్ర స్థాయి లోపరిశీలననిర్వహించిసమస్యల పరిష్కారా నికి ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

స్పందించని అధికారులు...చెరువుల సంరక్షణ, చెక్‌డ్యాముల మరమ్మతుల విషయంలో నీటి పారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్షాకాలానికి ముందే చేపట్టాల్సిన పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు మరింత తీవ్రమయ్యేలోపు అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లా గ్రంథాలయ నూతన కార్యదర్శిగా జె. శివప్రసాద్



**అనంతపురం, జూన్ 5 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా గ్రంథాలయ నూతన కార్యదర్శిగా జె. శివప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన కార్యదర్శిగా పదోన్నతిపై వచ్చిన జె. శివప్రసాద్ గ్రంథాలయ చైర్మన్‌తో మర్యాదపూర్వక భేటీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ గౌరవ చైర్మన్ శ్రీ వడ్డే వెంకట్‌ని కలిసి పుష్ప గుచ్చం అందించగా, చైర్మన్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మొక్కలు నాటడం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సం దర్భంగా చైర్మన్, నూతన కార్యదర్శి కలిసి గ్రంథాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.చైర్మన్ దిశా నిర్దేశం: సిబ్బందితో జరిగిన సమావేశంలో చైర్మన్ వడ్డే వెంకట్ మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది అందరూ





ఐక్యంగా ఉంటూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.మాజీ అధికారికి సన్మానం: ఇంత కాలం తాత్కాలిక (ఖీూజ) కార్య దర్శిగా సేవలందించిన కమ్మన్న ని చైర్మన్, కార్య దర్శి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులుప్రతాప్‌రెడ్డి,కటికజయరాం, రవికుమాం నాయుడు,హెచ్ శ్రీనివాసులు ,రామాంజి నేయులు,ఏఎంశ్రీపతి, గోవిందు, సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజీనమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్లు మావి.. సీట్లు మీవా?

- బహుజనుల రాజకీయ సాధికారతే బీఎస్పీ లక్ష్యం ▪ కూటమి పాలనపై బీఎస్పీ నేతల విమర్శలు

**ధర్మవరం అర్బన్ జూన్ 5 మనం న్యూస్ :** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అని జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లోగురువారం నిర్వహించిన బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నూతన జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా సాకే వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా వాల్మీకి ప్రసాద్, కార్యదర్శిగా ఖాదర్‌బాషా, జిల్లా ఇన్‌చార్జిగా సుబ్బారాయుడు, కోశాధికారిగా ఇందీవర్‌లను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈసీ సభ్యులుగా భూక్యా దేశ్‌నాయక్, అక్కిం నవీన్ కుమార్, నరసింహమూర్తి, నరసప్ప, సురేంద్ర నాయుడులను నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గోవిందు వాల్మీకి ప్రసాద్,ఖాదర్‌బాషామాట్లాడుతూ రెండేళ్ల కూటమి పాలనలో విద్య, వైద్యం, రైతాంగ రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆరోపిం చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, బీసీలు, దళితులు, మైనారిటీలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదని విమర్శించారు."ఓట్లు మావి సీట్లు మీవా?" అనే పరిస్థితి రాష్ట్రంలో కొనసాగుతోందని పేర్కొంటూ, బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. బహుజనుల హక్కుల సాధన కోసం బీఎస్పీ ఉద్యమిస్తోందని తెలిపారు.జూన్ 11న అనంతపురంలో నిర్వహిం చనున్న బీఎస్పీ జోనల్ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు గౌతం హాజరవుతారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నారాయణ స్వామి, బండి ఆదినారాయణ, అబజిత్ పాల్గొన్నారు.

# పులమితిలో అమ్మ పేరుతో

### ఒక చెట్టు కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నాయకులు



**లేపాక్షి, జూన్ 05, మనం న్యూస్:** భారత ప్రధాన మంత్రిగా శ్రీ నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఒక చెట్టు నాటాలని దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివీఎన్ మాధవ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి సూచనతో లేపాక్షి మండల అధ్యక్షులు ఎం నరసింహమూర్తి మండల వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులకు కార్యకర్తలకు అమ్మ పేరుతో ఒక చెట్టు నాటాలని తెలియజేసి మండలంలోని పులమతి గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్ దేవేందర్ అతిథిగా విచ్చేసి భారతప్రధానమంత్రిశ్రీనరేంద్రమోడీఇచ్చిన సందేశానుసారంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున అమ్మ పేరుతో ఒక చెట్టు అనే ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ నిర్వహిస్తున్నారని అందులో భాగంగా స్కూల్ మరియు హాస్పిటల్, బస్టాండు వంటి పరిసరాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉందని ఈ సందర్భంగా మనం కూడా అమ్మ పేరుతోఒకచెట్టునాటడం సంతోషకరంగా ఉందిఅని తెలిపారుఈ కార్యక్రమంలోమండలఉపాధ్యక్షులుఆనందప్ప.మండలప్రధాన కార్యదర్శి నరసింహ మూర్తి మహిళ నాయకురాలు ఉషా యువ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు రాజు. శ్రీరామ్. మారుతి. మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్డీటి ఆసుపత్రి వద్ద వేగ నిరోధకాలు ఏర్పాటు



**బత్తలపల్లి, జూన్ 5 మనం న్యూస్** : స్థానిక ఆర్డీటి ఆసుపత్రి వద్ద వేగనిరోధకాలు అధికారులు ఏర్పాటు చేశారు. శుక్రవారం స్థానిక ఎస్సై సోమశేఖర్ రోడ్డు ప్రమాదాల నివారణ కోసంఎస్పీ సతీష్ కుమార్ ఆదేశానుసారం, ధర్మవరం ఇంచార్జ్ డీఎస్పీ నరసింగప్ప, ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ ఉత్తర్వులు మేరకు మండలం పరిధిలో అక్కడక్కడ వేగ నిరోధకాలు ఏర్పాటు చేస్తున్నట్లుతెలిపారు.వీటిద్వారాప్రమాదాలుతగ్గేఅవకాశంఉందని వాహనదారులు కూడా చూసుకొని వెళ్లాలన్నారు. వాహన చోధకులు మద్యం సేవించి, అతివేగంగా, అజాగ్రత్తగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు.

# స్థల వివాదం... పెద్దలను కొడవలితో బెదిరించిన వ్యక్తిపై కేసు

**హీరేహాల్, జూన్ 5 మనంన్యూస్** : మండలంలోని మురడి గ్రామంలో స్థల వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలను కొడవలితో బెదిరించసాగాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా మండలం లోని మురడి గ్రామానికి చెందిన కె.బి. నరసింహారెడ్డి ఇంటి వెనుక ఉన్న స్థలం విషయంలో వీరేష్ మరియు అతని చిన్నన్న నాగరాజు రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. వివాదం తీవ్రరూపం దాల్చడంతో అక్కడ ఉన్న గ్రామ పెద్దలు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువురిని సముదాయించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో వీరేష్ ఆగ్రహానికి గురై పెద్దలపై కొడవలి తీసుకుని దాడి చేస్తానని, చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి ఘటనపై విచారణ చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.ఈ సంఘటన గ్రామంలో కొంత ఉద్రిక్తతకు దారితీసినట్లు సమాచారం. కేసు విచారణ చేపడుతున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలియజేశారు .

# స్వచ్ఛమైనసుందరమైన ధర్మవరం నిర్మాణమే లక్ష్యం: మంత్రి సత్యకుమార్ యాదవ్

- మారుతీనగర్‌లో రూ.17.86 లక్షల సీసీ డ్రైన్ పనులకు శ్రీకారం
- కదిరి గేట్ ఆర్ఓబీకి అదనంగా రూ.12.60 కోట్ల పరిహారం



**ధర్మవరం అర్బన్, జూన్ 5, మనంన్యూస్** : ధర్మవరం పట్టణాన్ని స్వచ్ఛమైన, సుందరమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని మారుతీనగర్ (33వ వార్డు)లో రూ.17.86 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించడానికి గురువారం మంత్రి హాజరయ్యారు. పోతుల నాగేపల్లి రాజశేఖర్ రెడ్డి మంగళ వాయిద్యాలతో పాటు బాణసంచాలు పెంచుతూ.. మంగళ హారతి తో మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో చెత్త సమస్యలు, మురుగునీటి ఇబ్బందులతో అస్వచ్ఛంగా మారిన ధర్మవరాన్ని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.రూ.1.25 కోట్లతో డ్రైన్ల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు రూ.1.25 కోట్ల వ్యయంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రామనగర్, సాయినగర్, మారుతీనగర్, దుర్గానగర్ ప్రాంతాల్లో ఇప్పటికే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టి ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.డీసిల్టింగ్‌తో ఉపశమనంవర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు అనారోగ్య సమస్యలకు కారణమవుతోందని, ఈ నేపథ్యంలో సుమారు రూ.1 కోటి వ్యయంతో డీసిల్టింగ్ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో డ్రైనేజీ సమస్యలు గణనీయంగా తగ్గాయని వివరించారు.పట్టణంలో ఉన్న అన్ని సమస్యలను గుర్తించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా అవసరమైన నిధులు మంజూరు చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.వేగంగా కదిరి గేట్ ఆర్ఓబీ పనులు కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులపై మంత్రి ప్రత్యేకంగా స్పందించారు. భూసేకరణ పరిహారం సమస్యల కారణంగా పనులు ఆలస్యమైనప్పటికీ ప్రభుత్వం జోక్యంతో పరిష్కారం చూపినట్లు తెలిపారు. పరిహారాన్ని రూ.20 కోట్ల నుంచి రూ.32.60 కోట్లకు పెంచి అదనంగా రూ.12.60 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే ఆర్ఓబీ పూర్తై ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. చెరువు సుందరీకరణకు ప్రణాళికధర్మవరం చెరువును సుందరీకరించి ప్రజలు కుటుంబాలతో కలిసి సేదతీరే విధంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ సహకారం పొందేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. హరిత ధర్మవరం దిశగాప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే స్వచ్ఛమైన, పచ్చని ధర్మవరం నిర్మాణం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ఈ ఈ సాయి కృష్ణ, బిజెపి నాయకులు హరీష్ బాబు, డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, వీర నారప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీల అభివృద్దే లక్ష్యం

### జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ బాబు



**రాయదుర్గం జూన్ 5 మనం న్యూస్:** షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల వర్గాల కు చెందిన ఎస్సీ, ఎస్టీ లను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడమే లక్ష్యం గా పని చేస్తానని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బి. వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం భూపసముద్రం గ్రామ సచివాలయం ను సందర్శించి ఆగ్రామం లోని ఎస్సీ, ఎస్టీ కాలానీల్లో జరిగిన అభివృద్ధిపనుల వివరాలు, అర్హులైన వారికి అందుతున్న సంక్షేమ పథకాలు (రేషన్ కార్డులు పింఛన్లు స్థలాలు భూములు తదితర వివరాలు) మరియు కుల ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీసినట్టు ఆయన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రత్మకంగా అణగారిన, వివక్ష కు గురైన ఈ వర్గాలకు సమాజం లో గౌరవం,సమాన హక్కులు, మెరుగైన ఉపాధి అవకాశాలు,వ్యాపార,ప్రభుత్వ సబ్సిడీలు, అభివృద్ధి పథకాలు లవంటి వాటిని అందించడం వలన ఆర్థికంగా బలపడడమే కాకుండా విద్యా,రాజకీయంగా ఇలా అన్ని విధాలా బలోపేతం అవుతా రని అన్నారు. ఈ మేరకు అక్కడి పంచాయతీ కార్యదర్శి సంక్షేమ సహాయకులు మరియు మహిళా పోలీసులను కలిసి గ్రామంలోని ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. అలాగే విధుల్లో భాగంగా సమయపా లన పాటించి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల ను ప్రజలకు చేరువయ్యేలా సేవలు అందించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ అధికారి మహేష్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ అభిషేక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ కిష్టప్ప, విలేజ్ సర్వేయర్ బాలరాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన డబ్బులు...మన లెక్కలు..!

### సూపర్ నారి యాప్ పై అవగాహన ర్యాలీ



**కణేకల్ జూన్ 5 మనం న్యూస్** : స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన ఆర్థిక కార్యకలాపాలన్ని ఇక పై పక్కాగా ఉండనున్నాయని కణేకల్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు (ఏపిఎం) అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక ఏపీఎం ఆంజనేయులు ఆధ్వర్యంలో మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘం సభ్యులకు శుక్రవారం పట్టణం లోని బిస్మిల్లా ఫంక్షన్ హాల్ నందు సూపర్ నారి యాప్ ను లాంచనంగా ప్రారంభించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగానే బిస్మిల్లా ఫంక్షన్ హాల్ నుండి కూడలి వరకు ర్యాలీ తో వెళ్లి మానవహారం చేపట్టారు.అనంతరం ఏపిఎం మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా సూపర్ నారి యాప్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.సభ్యులకు ఈ యాప్ ఎంతో దోహదపడుతుంది.కావున ప్రతి సభ్యురాలు మీ సంఘం అలాగే మీ వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలను ఎప్పటికప్పుడు చూసుకునేందుకు ప్రతి సభ్యురాలు యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. జూన్ 6వ తేదీ నుండి 20వ తేదీ వరకు మహిళా సంఘం సభ్యులందరికీసూపర్‌నారియాప్ డౌన్లోడ్ చేయించి సంఘం యొక్క లావాదేవులు వివరించడం జరుగుతుందన్నారు. ఈ యాప్ ద్వారా సభ్యులు పొదుపులు,అప్పులు తయారు చేసిన ఉత్పత్తులు ఆన్లైన్ లో వ్యాపారం చేయడమే కాకుండా వారి లావేదేవీల నందు సమస్యలు ఉన్నయెడల ఫిర్యాదులు చేయుటకు అవకాశం కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమంలోసీసీలుగోవింద్, ఎర్రి స్వామి,తిప్పే స్వామి, చంద్రశేఖర్, తిమ్మారెడ్డి, వన్నూరు స్వామి మహిళాసంఘంసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో ఖచ్చితత్వమే లక్ష్యం

**-జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**
**-అర్హులందరికీ ఓటరు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్--2026 లక్ష్యం.. ఓటరు జాబితాల సమగ్ర సవరణపై అధికారులకు అవగాహన**

: ్యక్రమానికి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ హాజరై అధికారులకు శిక్షణ అందించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితాల ప్రాధాన్యత, సవరణ కార్యక్రమం అమలు విధానం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వారు వివరించారు.
ఎస్ఐఆర్--2026 ద్వారా అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో






నమోదు కావడం, మరణించిన వారు, వలస వెళ్లిన వారు, ద్వంద్వ నమోదులను గుర్తించి జాబితాలను మరింత ఖచ్చితంగా రూపొందించడం లక్ష్యమని తెలిపారు. అలాగే ఓటరు నమోదు, పేర్ల చేర్పు, తొలగింపు, సవరణలకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి ధృవీకరణ, ఫారాల నిర్వహణ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల అమలుపై అధికారులకు అవగాహన కల్పించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల విభాగ అధికారులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సూపర్‌వైజర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. హైలెట్: అర్హులందరికీ ఓటు హక్కు కల్పించి, ఖచ్చితమైన ఓటరు జాబితాల రూపకల్పనకు ఎస్ఐఆర్--2026 కార్యక్రమం దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**కదిరి జూన్ 5 మనం న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కదిరినందు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు పర్యావరణాన్ని కాపాడడం కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సైకిల్ ర్యాలీ ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణంలో ఎమ్మెల్యే సైకిల్ తొక్కుకుంటూ హిందూపూర్ క్రాస్ మీదుగా టవర్ క్లాక్ వేమారెడ్డి సర్కిల్ సైదాపురం ఆంజనేయ స్వామి గుడి అడపాల వీధి ,చలపతి స్కూల్ మీదుగా మున్సిపల్ హై స్కూల్ వరకు టిడిపి నాయకులు కార్యకర్తలతో వెళ్లి మున్సిపల్ హై స్కూల్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్. కౌన్సిలర్లు ఇస్మాయిల్ మహబూబ్ బాషా ఖాసిం పిచ్చిలీ శంకర రంగారెడ్డి. నాయకులు బండారు మురళి తజుముల్ కొలిమి సులేమాన్. బషీర్. చెరువు సులేమాన్. వార్డ్ ఇన్చార్జులు. బూత్ కన్వీనర్లు నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం

**కళ్యాణదుర్గం జూన్ 05 మనం న్యూస్:** కల్యాణదుర్గం, జూన్ 2026 మాదిగ జాతి ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాలతో అనంతపురం జిల్లాలో ఉద్యమం మళ్లీ ఉవ్వెత్తున ఎగసింది జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో కమిటీలను బలోపేతం చేయాలని పిలుపుతో, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో చారిత్రాత్మక సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తాలూకా, మండల కమిటీలను నూతనోత్సాహంతో పునర్నిర్మించారు. అన్యాయంపై సమరశంఖం
సమావేశంలో సాకే గురుమూర్తి గర్జించారు "గ్రామాల్లో మన మాదిగ బిడ్డలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు, మానభంగాలను ఇక సహించేది లేదు. బాధితుడికి పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరిగేవరకు ఎమ్మార్పీఎస్ అండగా నిలబడుతుంది. మన భూముల వివాదాలకు ఎమ్మార్వో ఆఫీస్‌లోనే తేల్చుకుందాం. ప్రతి మాదిగ గడపకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుంది. ఇది శపథం జూలై 7 – ఉద్యమ స్ఫూర్తి దినం రానున్న జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గడపలో పండుగలా జరపాలని, మాదిగ చైతన్యాన్ని చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

**నూతన కమిటీల వివరాలు**

**అనంతపురం జిల్లా కమిటీ** : జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే రాజు జిల్లా అధికార ప్రతినిధి నల్లప్ప కల్యాణదుర్గం నియోజకవర్గ కమిటీ తాలూకా ఇంచార్జ్ దావీద్ నియోజకవర్గ కన్వీనర్ నిజవల్లి హరీష్ , తాలూకా ప్రధాన కార్యదర్శి ఆర్. జగదీష్ , తాలూకా ప్రచార ప్రధాన కార్యదర్శి సురేష్, బ్రహ్మసముద్రం మండల కమిటీ, మండల కార్యదర్శి: తిప్పేస్వామి, సీనప్ప , మండల ప్రచార కార్యదర్శి మల్లేష్, పిల్లలపల్లి పెన్నప్ప , మండల అధికార ప్రధాన కార్యదర్శి దుర్గేష్ , మండల సోషల్ మీడియా కార్యదర్శి వంశీ , మండల సోషల్ మీడియా కన్వీనర్ బాబు , కుందుర్పి మండల కమిటీ, మండల ఇంచార్జ్ నిజవల్ల ఎల్లప్ప , మండల ప్రచార కార్యదర్శి ఏ సోషల్ మీడియా నిజవల్లి మారుతి కల్యాణదుర్గం మండల కమిటీ, మండల కార్యదర్శులు: పి. గణేష్, ఎస్. మల్లేష్, బండారు రాము, మండల ప్రచార కార్యదర్శి పి.వై. గురుమూర్తి , మండల అధికార ప్రధాన కార్యదర్శి వై. చరణ్ .



**ఉద్యమ స్ఫూర్తిని నింపిన సమావేశం** : ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి, జిల్లా గౌరవాధ్యక్షులు ఆలూరు గంగాధర, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందప్ప అనంతపురం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నిజవల్లి జిల్లా అదనపు కార్యదర్శి యాటకల రాము నరసింహమూర్తి జిల్లా అధికార ప్రతినిధి పిల్లలపల్లి అనిల్ జిల్లా ప్రచార కార్యదర్శి కనకూరు శివ శెట్టూరు మండల అధ్యక్షులు పెట్టి తిప్పేస్వామి బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు వసంత్ కుందుర్పి మండల ఉపాధ్యక్షులు నిజవల్లి యల్లప్ప కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు బొట్టువానిపల్లి తిప్పేస్వామి కంబదూరు మండల అధ్యక్షులు గంపల రామాంజనేయులు సెట్టూరు మండల ఉపాధ్యక్షులు మల్లెల ఉదయ్ మాదిగతో పాటువందలాది ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జై మాదిగ నినాదాలతో దిక్కులు పిక్కటిల్లేలా చేశారు. ఇది కేవలం కమిటీల ఎంపిక కాదు. ఇది మాదిగ జాతి ఆత్మగౌరవ పునఃప్రతిష్టకు వేసిన పునాది. అన్యాయంపై తిరగబడే దమ్మున్న ప్రతి మాదిగ బిడ్డకు ఇది భరోసా. ఎమ్మార్పీఎస్ ఉంది అనే ధైర్యం.






## బాలికకు ప్రమాదవశాత్తు కరెంటు వైర్ తగిలి తీవ్ర గాయాలు,

**– పరిస్థితి విషమం, కేసు నమోదు...**

**కదిరి రూరల్ జూన్ 5 మనం న్యూస్:** కదిరి టౌన్, ఎన్జీవో కాలనీకి చెందిన సుకృత, వయసు 11 సంవత్సరాల బాలిక సుకృత కు ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. తండ్రి మంగళ బాలాజీ తెలిపిన వివరాల మేరకు బాలిక సుకృత అమ్మాయి వేసవి సెలవుల నిమిత్తం ఇంటి వద్ద ఉంటూ శుక్రవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఇతర పిల్లలతో పాటు కలసి వారు నివాసం ఉంటున్న ఇంటి మూడవ అంతస్తు మీద ఇతర పిల్లలతో పాటు కలసి ఆడుకుంటూ ఉండగా, పాప చేతిలో ఉన్న బూజు కర్ర ఇనుప స్టిక్ ఇంటి పక్కనే వెళ్తున్న 33 కె.వి లైన్ కు ప్రమాదవశాత్తు తగలడంతో మంటలు చెలరేగి గాయాల పాలు కావడం జరిగిందన్నారు . ఈ సంఘటన వెంటనే చుట్టుపక్కల వారు గమనించి కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆ పాప పరిస్థితి విషమంగా ఉండడంతో కదిరి నుండి అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. .ఆ బాలిక సుకృత తండ్రి బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు.

### బాధిత బాలిక కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేసిన వైసిపి నాయకులు

కదిరి రూరల్ పరిధిలోని అల్లీపూర్ తాండ కు చెందిన గిరి నాయక్ తండ్రి ముని నాయక్ మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను శుక్రవారం వైసీపీ నాయకులు పరామర్శించి ఆ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆక్టివిటీ కోఆర్డినేటర్ వజ్ర భాస్కర్ రెడ్డి 10 వేలు రూపాయల నగదు ఆర్థిక సాయం అందజేశారు. నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు శాలువా కప్పి పూల బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ మీ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అని వారు ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ బిఎస్ మక్బూల్ అహ్మద్ వైసిపి రాష్ట్ర ఆక్టివిటీ కోఆర్డినేటర్ వజ్ర భాస్కర్ రెడ్డి ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి మండల కన్వీనర్ మణికంఠ నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జైనుల జిల్లా సహాయ కార్యదర్శి లింగాల మధుసూదన్ రెడ్డి. చంద్ర నాయక్ గిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి.. రైతుకు రూ.లక్ష నష్టం

**గోరంట్ల, జూన్ 5 మనం న్యూస్ :** గోరంట్ల మండలంలోని మల్లాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎం.కొత్తపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు శ్రీరెడ్డి వేమారెడ్డికి చెందిన పాడి ఆవు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. శుక్రవారం మేత కోసం వెళ్లిన ఆవు సమీపంలో ఉన్న ట్రాన్స్ఫారం వద్దకు వెళ్ళగా విద్యుత్ ప్రవాహం ఉన్న ప్రాంతాన్ని తాకడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.1 లక్ష వరకు ఉంటుందని రైతు వేమారెడ్డి తెలిపారు. పాల ఉత్పత్తి ద్వారా కుటుంబ పోషణకు ఆధారంగా ఉన్న ఆవు మృతి చెందడంతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే పశు గ్రాసం, సంరక్షణ కోసం ఖర్చులు చేసిన సమయంలో ఈ ఘటన జరగడం బాధాకరమన్నారు.సమాచారం అందుకున్న స్థానికులు ఘటన స్థలాన్ని పరిశీలించి రైతుకు ధైర్యం చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి రైతును ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది.



## రోడ్డు ప్రమాదములో హిజ్రా మృతి.. కేసు నమోదు

**కదిరి రూరల్ జూన్ 5 మనం న్యూస్:** కదిరి పట్టణంలోని వాణి స్ట్రీట్, సాయిబాబా గుడి వద్ద నివాసము ఉంటున్న షేక్ షమీర్ బాషా హిజ్రా 44 శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని తోటి స్నేహితులు తెలిపిన మేరకు మృతుడు షామీర్ భాష హిజ్రా అను ఆమె తన తోటి హిజ్రాలు సానియా, భానులతో కలిసి కదిరి టౌన్ నుండి ఆటోలో మొలకవేములకు వెళుతూ ఉండగా, కుటాగుల్ల గ్రామము, ఞా ఆఫీసు వద్ద సుమారు 08:50 గంటల సమయములో వారికి ఎదురుగా అనంతపురము వైపు నుండి కదిరి వైపు వెలుతున్న బోలెరో వాహనము వీఎ10 ఋ 7553 ,డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చి సదరు ఆటోకు కుడివైపున ఢీ కొట్టడం జరిగిందన్నారు. ఆ ఆటోలో ప్రయాణిస్తున్న షేక్ షమీర్ బాషా హిజ్రా వయస్సు 44 సంవత్సరాలు, ఆమె తలకు సదరు బోలెరో తాకి తన తల నుజ్జు నుజ్జు అయ్యి అక్కిడి కక్కడే మరణించిందన్నారు. అతివేగంగా వస్తున్న బోలెరో డ్రైవర్ సంఘటన వద్ద నుండి తన బోలెరోలో పారిపోవడం జరిగిందన్నారు . ఈ ప్రమాదములో ఎవరికి గాయాలు కాలేదనీ ,ఆటోలో ప్రయాణిస్తున్న మృతుడు షేక్ షమీర్ బాషాతో ప్రయాణిస్తున్న తోటి హిజ్రా బంగారు సుజి ఏ సోనియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కదిరి పట్టణ పోలీసు లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సి ఐ నారాయణరెడ్డి తెలిపారు.





# పచ్చని ప్రకృతికి మరణశాసనం.. అధికారుల కనుసన్నల్లోనే 'వన' సంహారం

**–అడవికి నిప్పు... మూగజీవాలకు మృత్యుఘంటిక**
**–వృక్షో రక్షతి రక్షితః --- చెట్లను కాపాడితే అవే మనల్ని కాపాడతాయి.**
**– ప్రకృతిని కాపాడండి.. ప్రకృతి ప్రియులు.. పర్యావరణవేత్తలు**
**– ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మనం లో ప్రత్యేక కథనం**

**గోరంట్ల జూన్ 5 మనం న్యూస్ :** "వృక్షో రక్షతి రక్షితః" అని మన పురాణాలు చెబుతుంటే, నేడు మనం చూస్తున్న దృశ్యం మాత్రం 'వృక్షో నశ్యతి వినాశితః' అన్నట్లుగా ఉంది. ఒకవైపు గ్లోబల్ వార్మింగ్, అకాల వర్షాలు, మండుతున్న ఎండలతో భూగోళం అల్లాడుతుంటే.. మరోవైపు జిల్లాలో అడవి సంపదను, పచ్చని చెట్లను తుదముట్టించే పర్వంలో అధికార యంత్రాంగం భాగస్వామి కావడం విచారకరం.జిల్లాలో అడవి సంపద వేగంగా కరిగిపోతోంది. అటవీ ప్రాంతాల్లోని విలువైన వృక్షాలు గొడ్డలి వేటుకు బలైపోతున్నాయి. కేవలం కలప మాఫియా మాత్రమే కాకుండా, అడవిని ఆక్రమించే శక్తులు ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యత వహించాల్సిన యంత్రాంగమే, అడవిని కాపాడాల్సింది పోయి.. స్వార్థ ప్రయోజనాల కోసం 'వన సంహారానికి' గ్రీన్ సిగ్నల్ ఇస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.చెట్లను నరికివేయడానికి అనుమతులు ఇచ్చే క్రమంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కనీస పరిశీలన లేకుండా, పర్యావరణ ప్రభావ అంచనా చేయకుండానే.. టేకు, వేప వంటి విలువైన వృక్షాలను నరికివేసేందుకు 'పర్మిషన్లు' ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత పది రోజుల కిందట చిలమత్తూరు మండల పరిధిలో దాదాపు 22 సంవత్సరాల నాటి 200 చింత చెట్లను తొలగించారు.పచ్చదనంతో ఉన్న ఈ చెట్లను తొలగిస్తుండటంతో పర్యావరణ వేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. వీరాపురం పక్షులకు ఈ ప్రాంతం విడిదిగా ఉంటోందని, ఇలా వందల చెట్లను తొలగిస్తూ పోతే పక్షుల ఆవాసాలకు విఘాతం కలుగుతుందని, చెట్లను తొలగించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే చెట్ల తొలగింపుపై అటవీశాఖ అధికారి కుళ్లాయప్పను వివరణ కోరగా చింత చెట్లు నాటినప్పటి నుంచి చెట్ల ఫలసాయం రాలేదని, దీంతో వాటిని తొలగించి వాటి స్థానంలో మరో రకమైన చెట్లును నాటుకుంటామని ఆ భూ యజమానులు అనుమతులు కోరారని, దాంతో తాము పరిశీలించి చెట్ల తొలగింపునకు అనుమతులు ఇచ్చామని ఏవో సాకులు చెప్పారు. అధికారులు కూర్చున్న కుర్చీల నుండి ఫైళ్లపై సంతకాలు చేసే ముందు, ఆ చెట్టు ఒక ప్రాణి అని గుర్తుంచుకోవాలి. నిబంధనలను పక్కనబెట్టి, నామమాత్రపు తనిఖీలతో అనుమతులు మంజూరు చేయడం అంటే, భవిష్యత్తు తరాలకు మనం విషవాయువులను బహుమతిగా ఇవ్వడమే."



అనుమతులు పొందిన ప్రాంతాల్లో నిజంగానే చెట్లను తొలగించాల్సిన అవసరం ఉందా? అనే అంశంపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించాలి. విచారణ పూర్తి కానంత వరకు కొత్తగా ఏ రకమైన చెట్లను నరికే అనుమతులు ఇవ్వకుండా నిలిపివేయాలి.నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసిన అధికారులపై, అడవిని ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పర్యావరణ దినోత్సవం అంటే కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాదు, ఉన్న చెట్లను ప్రాణప్రదంగా కాపాడుకోవడం. అభివృద్ధి పేరుతో అడవులను బలిస్తే, భవిష్యత్తులో మనం పీల్చుకోవడానికి గాలి కూడా ఉండదు. కనీసం ఇప్పటికైనా యంత్రాంగం కళ్లు తెరవాలి. పచ్చని ప్రకృతిని కాపాడుకునే దిశగా జిల్లా కలెక్టర్ తీసుకునే నిర్ణయం కోసం జిల్లా ప్రజలు, ప్రకృతి ప్రియులు, పర్యావరణ వేత్తలు ఎదురుచూస్తున్నారు.

ప్రకృతి మనిషికి ప్రసాదించిన అమూల్యమైన సంపద అడవులు. అయితే ఇటీవల అడవుల్లో చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాలు, పెరుగుతున్న కాలుష్యం కారణంగా అనేక పక్షులు, జంతువులు, సర్పాలు మృత్యువాత పడుతున్నాయి.

ప్రతి సంవత్సరం వేసవి కాలంలో నిర్లక్ష్యంగా విసిరేసే సిగరెట్ ముక్కలు, అడవుల్లో వెలిగించే మంటలు, మానవ తప్పిదాల వల్ల భారీగా అటవీ ప్రాంతాలు అగ్నికి ఆహుతవుతున్నాయి.అడవిలో ఒక్కసారి మంటలు చెలరేగితే వేలాది చెట్లు, ఔషధ మొక్కలు, పక్షుల గూళ్లు నాశనమవుతాయి. మంటల నుంచి తప్పించుకోలేని కుందేళ్లు, జింకలు, పాములు, ఉడుములు, తాబేళ్లు వంటి అనేక జీవులు సజీవ దహనమవుతున్నాయి. గాల్లోకి వ్యాపించే పొగ



కారణంగా పక్షులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోతున్నాయి.మరోవైపు పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే కాలుష్యకారక వాయువులు ప్రకృతి సమతౌల్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కాలుష్యం కారణంగా వాతావరణ మార్పులు వేగంగా చోటుచేసుకుంటుండటంతో అడవి జీవుల సహజ నివాసాలు ప్రమాదంలో పడుతున్నాయి. నీటి వనరులు కలుషితమవడం వల్ల అనేక జంతువులు, పక్షులు వ్యాధుల బారిన పడుతున్నాయి.

అడవులు కేవలం చెట్ల సమూహం కాదు. అవి జీవ వైవిధ్యానికి నిలయాలు. ఒక జాతి అంతరించిపోతే ప్రకృతి సమతౌల్యం దెబ్బతింటుంది. అందుకే అడవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అగ్నిప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి. అడవులను సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతి, స్వచ్ఛమైన పర్యావరణం అందించగలం."వృక్షో రక్షతి రక్షితః" --- చెట్లను కాపాడితే అవే మనల్ని కాపాడతాయి.





## ప్రజలే మనకు దేవుళ్లు.. వారి సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
**–ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి.. అధికారులకు తక్షణ చర్యల ఆదేశం...ప్రజా గ్రీవెన్స్‌లో 26 వినతిపత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే**



**పుట్టపర్తి, జూన్ 5మనం న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలే తమకు దేవుళ్లని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సుమారు 26 వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రతి అర్జీని ఓపికగా పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా చూడటంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ధ్యేయమని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒక్క మొక్క.. భవిష్యత్ తరాలకు గొప్ప కానుక..పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**–మొక్కలు నాటడమే కాదు.. వాటిని సంరక్షించడమూ మన బాధ్యతే**
**–స్వచ్ఛ హరిత పుట్టపర్తి నిర్మాణానికి అందరూ కృషి చేయాలి**
**–జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి జూన్ 5మనం న్యూస్ :** పుట్టపర్తిని స్వచ్ఛమైన, హరితమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పుట్టపర్తి సమీపంలోని ఎద్దులకొండలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా మన కర్తవ్యమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, హరితమైన పుట్టపర్తి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, కాలుష్యాన్ని నివారించి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. స్వచ్ఛ హరిత పుట్టపర్తి సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన కోటి మొక్కల నాటే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అధికారులు, పర్యావరణ ప్రేమికులు కలిసి "స్వచ్ఛ హరిత ఆంధ్రప్రదేశ్" సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, సోషల్ ఫారెస్ట్రీ అధికారి శ్రీనివాసులు, డీఆర్‌డీఏ వెలుగు పీడీ నరసయ్య, డ్వామా పీడీ ప్రసాద్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రామారావు, గంగాధర్ నాయుడు, జయప్రకాష్, కృష్ణప్రసాద్, బేకరీ నాయుడు, సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.










## పీఎండిఎస్ వల్ల రైతుకు చాలా ఉపయోగాలు...

**డిపిఎం లక్ష్మణ్ నాయక్**

**ఎల్లనూరు జూన్ 5 మనం న్యూస్:** శింగనమల నియోజకవర్గం తాడిపత్రి డివిజన్ యల్లనూరు మండలం వెన్నపూసపల్లి గ్రామం లో రైతులు 5 ప్రధాన పంటలు, 20 రకాలు బయో డైవర్సిటీ పంటలు విత్తనాలు బీజామృతం తో విత్తనాలు శుద్ధి చేసి, ఘనజీవామృతం కలిపి విత్తనాలు విత్తన గుళికలు చేసి విత్తడం జరిగింది. యల్లనూరు మండలం వెన్నపూసపల్లి,తిమ్మంపల్లి గ్రామం రైతులు గోపాల్ రెడ్డి 3.75 మధుసూదన్ రెడ్డి 3.50 .సుజాత 4.50 కొండారెడ్డి 6.00, సులోచనమ్మ 2.00, సూర్యనారాయణ రెడ్డి 4.00 నాగరాజు 4.00, నాగరాజు 2.50 (తిమ్మంపల్లి ) గ్రామం, మొత్తం 30.25 ఎకరాలు ముప్పై ఎకరాలు ఇరవై ఐదు సెంట్లు విస్తీర్ణం లో పిఎండిఎస్ సోయింగ్ చేయించడం జరిగింది. పిఎండిఎస్ వల్ల లాభాలు భూమిలో కర్బన శాతం పెరుగుతుంది. నేలలో తేమ ఎక్కువ రోజులు ఉంటుంది. పంటలలో బెట్టనుండి కాపాడుతుంది. భూతాపం నుండి రక్షణ కవచం లా పని చెస్తుంది. దీని వల్ల భూమిలో సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయి. వానపాములు సంఖ్య పెరుగుతుంది తద్వారా భూమి గుల్లబారుతుంది. భూమి స్పాంజ లాగా భూమిలో నీటి నిల్వ సామర్థ్యం పెంచుతుంది.చీని తోటలు, దానిమ్మ తోటలలో వేయడం వల్ల చెట్లు బెట్ట పోకుండా ఎపుగా చెట్లు తయారు ఔతాయి పిఎండిఎస్ వల్ల చాలా ఉపయోగాలు ఉండడము వలన రైతులు ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు విస్తీర్ణం రోజు రోజుకు పెరుగుతున్నది. కావున ప్రకృతి వ్యవసాయం లో పిఎండిఎస్ రైతులకు చాలా ఉపయోగాలు వున్నాయి. ఈ కార్యక్రమంలో కె నరసయ్య ఎం. ట, బి రవీంద్ర ఎల్ వన్ తిరుపాలు సి ఎ , వీరగోపాల్ ఎల్ త్రీ, ఐ సి ఆర్ పి టి ఐ సి ఆర్ పి లు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

**నార్పల జూన్ 5 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి, పాత ఉపాధి హామీ కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రభాకర్, ఎర్రి నాగప్ప డిమాండ్ చేశారు. వి బి సి రాంజీ పథకం ద్వారా రెండు పూటల మస్టర్ వేసే విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. ఉపాధి హామీ కూలీలకు 200రోజుల పని దినాలు కల్పించడంతోపాటు 700 రూపాయల వేతనాలు చెల్లించాలని వాళ్లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామాంజనేయులు, నాగన్న, ప్రభాకర్, ఎర్రి నాగప్ప ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన అరుణకుమారి

**నార్పల జూన్ 5 మనం న్యూస్ :** మండల నూతన తహసిల్దార్ గా శుక్రవారం రోజున అరుణ కుమారి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం అయ్యారు. వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా తక్షణమే వారి పనులు చేయాలని సూచించారు. రైతు ప్రయోజనాల కోసం అధికారులు పనిచేస్తారని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. గతంలో కూడా అరుణకుమారి నార్పల మండల తహసిల్దార్ గా బాధ్యతలు నిర్వర్తించడం జరిగింది. గత కొన్ని నెలల క్రితం జిల్లా కేంద్రంలోని అహుడ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన ఆమె తిరిగి మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టడం జరిగింది.



## వైసీపీ వీడి 12 కుటుంబాలు టిడిపిలోకి చేరిక..

**తనకల్లు, జూన్05 మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై శుక్రవారం దిగువ తొట్లి పల్లి గ్రామపంచాయతీలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మబ్బు వారి పల్లి కి చెందిన 12 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మరింత అభివృద్ధి కొరకు టిడిపిలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు కావిడి ప్రవీణ్ కుమార్,మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి, రమణయ్య, మహబూబ్ బాషా, జరిపిటి రవి,కృష్ణారెడ్డి,తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## కదిరిలో ఘనంగా విత్తన దినోత్సవ వేడుకలు

**కదిరి రూరల్ జూన్ 5 మనం న్యూస్:** కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానం నందు శాస్త్రవేత్త డాక్టర్ బి వి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో విత్తన దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ కే రామసుబ్బయ్య డిఎఎటిటి సి, డాక్టర్ కే రామసుబ్బయ్య డీఈవో నారాయణ నాయక్ పుట్టపర్తి కదిరి ఏడిఏలు సనావుల్లా లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రైతు లకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలకు రైతు లకు అవగాహన కల్పించి, పంటల సాగుపై రైతులు ఎదుర్కొం టున్న సమస్యలపై ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎ ఆర్ ఎస్ కదిరి లో రైతులకు నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యత, విత్తనోత్పత్తి సాంకేతికతలు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిం చేందుకు విత్తన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. రైతులు ధృవీకరించిన, నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు పంటల నాణ్యతను మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. విత్తనమే వ్యవసాయ ఉత్పత్తికి పునాది అని , విత్తన నాణ్యతపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డి ఎ ఓ నారాయణ నాయక్ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు శాస్త్రవేత్తలు సూచించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి ధృవీకరించిన విత్తనాలను ఉపయోగించడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ సంక్షేమ పథకాలు, విత్తనాల సరఫరా కార్యక్రమాలు , సాంకేతిక సేవలను సద్వినియోగం




చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఎ డి ఎ, ఎస్. సనావుల్లా డా. రామసుబ్బయ్య పుట్టపర్తి జిల్లా వ్యవసాయ సలహా మరియు శిక్షణ కేంద్రం డి ఎ ఎ టి టి సి డాక్టర్ రామసుబ్బయ్యలు మాట్లాడుతూ రైతులకు విత్తనాల ప్రాముఖ్యత, వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతల వినియోగం రైతుల ఆదాయ వృద్ధికి సంబంధించిన అంశాలపై సందేశాలు తెలియజేశారు. ఈ సాంకేతిక సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన శాస్త్రవేత్తలు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధాన శాస్త్రవేత్త డా. సి. కిరణ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ విత్తనోత్పత్తి సాంకేతికత , నాణ్యత ప్రమాణాల గురించి వివరించారు. ప్రధాన శాస్త్రవేత్తలు డా. ఎల్. మాధవీలత, డాక్టర్ ఎం శ్రీనివాస చారి డాక్టర్ డి అనిత లు మాట్లాడుతూ మెరుగైన పంట రకాలు , వాటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు శాస్త్రవేత్తల పరస్పర చర్చా వేదికలో రైతులు తమ వ్యవసాయ సంబంధిత సమస్యలను, సందేహాలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో డివిజన్లోని పరిసర గ్రామాలకు చెందిన రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవచేతన యాప్‌పై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ

**– అంగన్వాడీ చిన్నారుల అభివృద్ధి మైలురాళ్ల గుర్తింపునకు నవచేతన యాప్**

**పుట్టపర్తి, జూన్ 5 మనం న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే 0 నుంచి 6 సంవత్సరాల లోపు చిన్నారుల అభివృద్ధి మైలురాళ్లలో ఏర్పడే ఆలస్యాలను ముందుగానే గుర్తించి తగిన సేవలు అందించేందుకు కృత్రిమ మేధ (ఏ ఐ )ఆధారిత “నవచేతన” యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ ఈ. జయంతి తెలిపారు.
జగరాజుపల్లి కేజీబీవీ పాఠశాలలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహిస్తున్న రెండు రోజుల మండలస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య స్థితి, ఎదుగుదల, మానసిక వికాసం వంటి అంశాలను ఖచ్చితంగా అంచనా వేసేందుకు నవచేతన యాప్ రూపొందించబడిందన్నారు. పిల్లల్లో జరిగే ఐదు రకాల అభివృద్ధి దశలకు సంబంధించిన స్క్రీనింగ్ ద్వారా మైలురాళ్లలో ఏర్పడే జాప్యాలను గుర్తించి, సమయానికి అవసరమైన వైద్య, పోషకాహార




మరియు ప్రోత్సాహక సేవలు అందించవచ్చని వివరించారు. పౌష్టికాహారంతో పాటు సరైన స్టిమ్యులేషన్ అందినప్పుడే చిన్నారుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్ అయ్యగారి రజిత నవచేతన యాప్ వినియోగ విధానం, పిల్లల స్క్రీనింగ్ ప్రక్రియ, అభివృద్ధి దశల గుర్తింపు తదితర అంశాలపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి రూరల్ మరియు కె.లోచర్ల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు భగవతి, సుజాత, విజయలక్ష్మి, నాగమణి, అనిత, రేణుక, లీలావతి, సుబ్బమ్మ, సుబ్బలక్ష్మి, శ్రావణి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెకు సిజేరియన్ ఆపరేషన్ నిర్వహణ.... డాక్టర్ పద్మనాభం

**శింగనమల జూన్ 5 మనం న్యూస్:** సింగనమల మండలం , సోదన పల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రమేష్ కు చెందిన గొర్రె గత రెండు రోజులుగా ఈన లేక ఇబ్బంది పడుతోంది అక్కడ స్థానిక డాక్టర్ను సంప్రదించగా వారు ప్రయత్నించి, గర్భ ద్వారము తెరుచు కోకపోవడం వలన, లోపల గొర్రె పిల్లను బయటకు తీయడం కష్టంగా మారిందని చెప్పి, ప్రాంతీయ పశు వైద్యశాల సింగనమల వారికి రిఫరల్ చేయడం జరిగినది. అక్కడ డాక్టర్ పద్మనాభం పరీక్షించి గర్భ ద్వారం తెరుచుకోకపోవడం వలన ఈనలేకపోతుందని తక్షణం సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించి లోపల చనిపోయిన గొర్రెపిల్లను బయటికి తీయవలసి ఉంటుందని గొర్రెల కాపరికి తెలియజేయడం జరిగినది. అనంతరం గొర్రెల కాపరి అంగీకరించడంతో వెంటనే సిజేరియన్ శస్త్ర చికిత్స నిర్వహించి లోపల చనిపోయిన గొర్రె పిల్లను బయటకు తీయడం జరిగినది. అప్పటికే గర్భం, లోపల కుళ్ళిపోయి ఉండడం వలన, దుర్గంధపు వాసన రావడం జరిగినది. శస్త్ర చికిత్స



అనంతరం, గొర్రెకు కావలసిన ఫ్లూయిడ్స్, యాంటీబయోటిక్స్, అనాలజీ సిక్స్, యాంటీ హీస్టమిన్స్ ఇచ్చి పంపడం జరిగినది. ఇదే క్రమంలో ఉల్లి కంటి పల్లి గ్రామానికి చెందిన రాజ కుల్లాయప్ప అనే గొర్రెల కాపరి యొక్క గొర్రె గత రెండు రోజులుగా ఈన లేక ఇబ్బంది పడుతోంది. అక్కడ స్థానిక పశువైద్య సిబ్బందికి తెలియజేయగా వారు పరీక్షించి , బయటకు తీయడానికి అసలు పిండమే కనిపించడం లేదని చెప్పి, సింగనమల ప్రాంతీయ పశువైద్యశాలకు రిఫరల్ చేయడం జరిగినది . డాక్టర్ పద్మనాభం గారు పరీక్షించి ఎటువంటి సిజేరియన్ ఆపరేషన్ అవసరం లేకుండానే ఆబ్స్టెట్రికల్ టూల్స్ ఉపయోగించి అతి చాకచక్యంగా లోపల చనిపోయిన గొర్రె పిల్ల పిండమును బయటకి తీయడం జరిగినది. అనంతరం గొర్రెకు కావలసినటువంటి ఫ్లూయిడ్స్, యాంటీబయోటిక్స్, అనాలజీ సిక్సు, యాంటీ హిస్టమెన్స్ ఇచ్చి పంపడం జరిగినది. ఈ శస్త్ర చికిత్స నిర్వహించడంలో చంద్రశేఖర్, రంగనాయకమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.

## కదిరి మున్సిపల్ కమిషనర్ గా పి అజయ్ కుమార్

**కదిరి రూరల్ జూన్ 5 మనం న్యూస్:** కదిరి మున్సిపల్ కమిషనర్ గా పి అజయ్ కుమార్ ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్మెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సత్యసాయి జిల్లా కేంద్రంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా పని చేస్తున్న పి అజయ్ కుమార్ ను కదిరి మున్సిపల్ కమిషనర్ గా ఉత్తర్వులు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ రాకతో కదిరి మున్సిపాలిటీ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయనీ ప్రజలు ఆశిస్తున్నారు.



## ఆర్థిక సహాయం చేసిన దండు శ్రీనివాసులు....



**శింగనమల జూన్ 5 మనం న్యూస్ :** శింగనమల మండల కేంద్రం కి చెందిన యశ్వంత్ తండ్రి చంద్రహాస్ అనారోగ్యం కారణంగా అనంతపురంలో ని కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, వైద్య కర్చులకోసం 10,000/- రూపాయలు అర్థిక సహాయం చేసిన శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్, చిన్నజలాలపురం రవిశంకర్, గుమ్మేపల్లి రంగస్వామి,శివపురం ఎర్రిస్వామి తధితరులు పాల్గొన్నారు.

## బాలల సమగ్ర అభివృద్ధికి నవచేతన



**నార్పల జూన్ 5 మనంన్యూస్:** సంవత్సరాల లోపు పిల్లలకు శాస్త్రీయ ఆరోగ్య పరీక్షల నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ భారతి తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలకు మండల స్థాయిలో నవచేతన కార్యక్రమం పట్ల అవగాహన కార్యక్రమాన్ని సిడిపిఓ భారతి శుక్రవారం రోజు నిర్వహించారు. ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు స్క్రీనింగ్ ఎలా చేయాలో తెలిపారు. ముందస్తు స్క్రీనింగ్ వల్ల చిన్నారుల్లో ఉన్న లోపాలను గుర్తించవచ్చునని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలందరూ అంకితభావంతో నవచేతన కార్యక్రమాన్ని నిర్వహించాలని సిడిపిఓ భారతి కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు నవచేతన యాప్‌పై శిక్షణ

**నల్లచెరువు, జూన్ 5: మనం న్యూస్ :** మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు నవచేతన యాప్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఆరోగ్య, మానసిక ఎదుగుదలను అంచనా వేసే విధానంపై అవగాహన కల్పించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఈ యాప్ ఉపయోగపడుతుందని జయమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, ఎంఈఓ తిరుపాల్ నాయక్, వైద్యాధికారి కల్పన రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి

**శింగనమల జూన్ 5 మనం న్యూస్:** మండల పరిధిలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటకం శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీ దుర్గా ఆంజనేయ స్వామి దేవాలయం కొండపై “అమ్మ పేరుతో ఒక చెట్టు” కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందింపు, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.



ముఖ్యంగా బొమ్మన ఓబిరెడ్డి, మల్లెల శ్రీనివాసులు, ఆంజనేయ రెడ్డి, బీజేపీ మీడియా సెల్ ప్రసాద్ పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని చెట్లుగా పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని నాయకులు తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్తలకు నవచేతన యాప్‌పై ప్రత్యేక శిక్షణ

**- శిక్షణను సద్వినియోగం చేసుకుని చిన్నారుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి**

**- ఎంపీడీవో కమలాబాయ్**



**గోరంట్ల, జూన్ 5 మనం న్యూస్:** గోరంట్ల మండలంలోని అంగన్వాడి కార్యకర్తలకు పిల్లల బాల్య ప్రారంభ అభివృద్ధి స్క్రీనింగ్ కోసం ప్రభుత్వం రూపొందించిన నవచేతన యాప్ వినియోగంపై గోరంట్ల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో కమలాబాయి హాజరుకాగా, శిక్షకులుగా డాక్టర్ శృతి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగరాణి, మంజుల పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టిన శిశువు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు వరకు ఉన్న చిన్నారుల ఆరోగ్య, అభివృద్ధి స్థితిని ఆధునిక కృత్రిమ మేధ (ఏ ఐ )సాంకేతికత సహాయంతో అంచనా వేయడానికి ప్రభుత్వం నవచేతన యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా చిన్నారుల అభివృద్ధి మైలురాళ్లలో ఏవైనా ఆలస్యాలు లేదా లోపాలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి తగిన వైద్య, పునరావాస చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో గోరంట్ల మండలంలోని అంగన్వాడి కార్యకర్తలకు మూడు గ్రూపులుగా విభజించి మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కమలాబాయి మాట్లాడుతూ, అంగన్వాడి కార్యకర్తలు ఈ శిక్షణను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని నవచేతన యాప్ ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను సమర్థవంతంగా గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం డాక్టర్ శృతి చిన్నారుల్లో సాధారణంగా కనిపించే వ్యాధులు, అభివృద్ధి మైలురాళ్లపై అవగాహన కల్పించగా, ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగరాణి, మంజుల నవచేతన యాప్ వినియోగ విధానం, పిల్లల అభివృద్ధి అంచనా ప్రక్రియపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలపై జరిగే నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం

**- అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 05:** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల భద్రత, హక్కులపై అవగాహన కార్యక్రమాలు,మహిళల భద్రత, సంక్షేమం మరియు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ తెలిపారు. శుక్రవారం హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.సడ్లపల్లిలో గల కాటన్ వరల్డ్ గార్మెంట్ కర్మాగారంలో బాల బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు భద్రతా చర్యలు, ప్రభుత్వ పరిరక్షణ వ్యవస్థలు, చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వేధింపులు, హింస లేదా ఇతర సమస్యలను ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 100 అత్యవసర సేవలను వినియోగించుకోవడంతో పాటు శక్తి యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు



నమోదు చేసి తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు. స్థానికంగా ఏదైనా సమస్య ఎదురైనప్పుడు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి రక్షణ పొందాలని సూచించారు. మహిళలపై జరిగే నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొంటూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా తమ హక్కులను కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ అబ్దుల్ కరీం , ఎస్ఐ ప్రసన్న , లేబర్ ఆఫీసర్ యన్. వి. రమణా రెడ్డి,మహిళా పోలీసు సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలను గుర్తించే బాధ్యత నిర్వాహకులు చూడాలి

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 05:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ డి. శ్రీనివాసమూర్తి సత్యసాయి జిల్లాలోని రక్షణ సంరక్షణ అవసరమైన బాలబాలికలకు జువనైల్ జస్టిస్ అండ్ ప్రొటెక్షన్ చట్టం 2015 ప్రకారం ప్రభుత్వం ద్వారా అనుమతులు పొంది బాల బాలికలకు వసతి గృహాలు నడుపుతున్న శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ బాలురు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖచే నడపబడుతున్న ప్రభుత్వ బాలికల బాల సదనములను శుక్రవారం సందర్శించడం జరిగినది. అందులో



భాగంగా వసతి గృహాలలో పిల్లలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు మరియు ఆధార్ కార్డ్స్ మరియు కుల ధ్రువీకరణ పత్రాలు, పిల్లలకు, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, విద్య గురించి పరిశీలించి పై అంశాలన్నీ సక్రమంగా పిల్లలందరికీ సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని బాలసదనం సూపర్డెంట్ మరియు సత్యసాయి సేవా ట్రస్ట్ నిర్వాహకులకు తెలియజేయడం జరిగినది. మరియు హోమ్ యొక్క కెపాసిటీకి అనుగుణంగా పిల్లలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని , అనాథలు అత్యవసర పరిస్థితులలో ఉండి పట్టించుకునే వారు లేనటువంటి పిల్లలను గుర్తించే బాధ్యత మరియు హోం నందు ఆశ్రయం కల్పించు బాధ్యతలు చూసుకోవాలని తెలియపరిచారు. ఎక్కువ మంది అనాథలు అవసరంలో ఉన్న పిల్లలకు ఇలాంటి గృహాలలో వసతి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుధా వరలక్ష్మి , డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు నాగలక్ష్మి, మురళీధర్, బాలసదనం ఇన్చార్జ్ నాగజ్యోతి, అకౌంటెంట్ గౌతమి, సిబ్బంది శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ నిర్వాహకులు రామ్ కుమార్ , మధుసూదన్ వారి కమిటీ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**కదిరి రూరల్ జూన్ 5 మనం న్యూస్:** కదిరి పట్టణం ఆర్ అండ్ బి వసతిగృహం నందు శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గం కు చెందిన 44 మంది బాధితులకు మంజూరు అయిన 31, లక్ష 48 వేల 332, రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆరోగ్యశ్రీ పథకం వర్తించనీ, బాధితులకు కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 572 మంది లబ్ధిదారులకు మొత్తం 4, కోట్ల 89, రక్షణ 82 వేల,489 రూపాయలు అందజేసినట్లు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ సీఎం సహాయనిధి పథకం ఆరోగ్యశ్రీ వర్తించని బాధితులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ పథకం ద్వారా అనేకమంది బాధితులు ఆరోగ్యం కోసం ఖర్చు చేసుకున్న డబ్బును ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన రబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎల్లవేళలా రుణపడి ఉంటారని ఆయన తెలిపారు.







## హరిత హిందూపురం దిశగా అడుగులు

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూపురం పట్టణంలో శుక్రవారం పలు హరిత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి లక్ష్యంగా పెనుకొండ రోడ్డులోని డివైడర్లపై మొక్కలు నాటుతూ పట్టణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొని మొక్కలు నాటారు. అలాగే ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, వీరయ్య, బాలాజీ, మాజీ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ విద్యార్థినులు, శ్రీనివాస ఐటీఐ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడం అవసరమని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచినప్పుడే పర్యావరణ దినోత్సవం నిర్వహణకు నిజమైన అర్థం ఉంటుందని అన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రధాన రహదారుల డివైడర్లపై మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరగడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొని మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఐఏఎస్ ఈరోజు ఉదయం హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న పార్కును పరిశీలించనున్నారు. పార్కు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వనున్నట్లు మున్సిపల్ వర్గాలు తెలిపాయి. పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి, పట్టణ సుందరీకరణ లక్ష్యాలతో హిందూపురం పురపాలక సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.

## బిజెపిలో పలువురు చేరిక



**నార్పల మనం న్యూస్ :** భారతీయ జనతా పార్టీ లోకి పలువురు మండలానికి చెందిన వ్యక్తులు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుగొండ్ల రాజేష్ సమక్షంలో బిజెపిలోకి చేరిపోయారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి బాటలో సాగుతోందని అందుకే తాము బిజెపిలోకి చేరామని వారు తెలిపారు. చామలూరు గ్రామానికి చెందిన బాలకృష్ణ గతంలో వామపక్ష పార్టీలలో చురుగ్గా పనిచేశారు. బాలకృష్ణ శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని బిజెపిలో చేరిపోయారు.

## నార్పలలో మన డబ్బులు.. మన లెక్కలు కార్యక్రమం



**నార్పల జూన్ 5 మనంన్యూస్:** మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలు మన డబ్బులు, మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయం నుండి గాంధీ కూడలి వరకు అవగాహన ర్యాలీని శుక్రవారం రోజు నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ రంగాలలో జీవనోపాదులు కల్పించడంతోపాటు పొదుపులు, అప్పులు ఇవ్వడం జరుగుతోందని వాటి నిర్వహణపై స్వయం సహాయ సంఘాల మహిళలకు శిక్షణతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని డిఆర్డిఏ డీపీఎం రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం తిప్పమ్మ, స్వయం సహాయక సంఘాల మహిళలు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## 'నవచేతన' శిక్షణ కార్యక్రమంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన

**– 0–6 ఏళ్ల చిన్నారులకు ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహణ**



**తనకల్లు, జూన్05 మనంన్యూస్:** తనకల్లు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు 'నవచేతన' శిక్షణ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీడీపీఓ నిహారిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 0–6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ నిహారిక మాట్లాడుతూ, చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే లోపాలను ముందస్తుగా గుర్తించి తగిన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సేవలను అందించాలని కార్యకర్తలకు సూచించారు. స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలు (డిఫెక్ట్స్ అట్ బర్త్ ), పోషకాహార లోపాలు, రక్తహీనత, శారీరక ఎదుగుదల సమస్యలు, మానసిక అభివృద్ధి లోపాలు తదితర అంశాలపై వైద్య సిబ్బంది ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన చిన్నారులకు తదుపరి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామానాయక్, ఎంఈఓ లలితమ్మ, ఎంపీహెచ్ఏ జయరాజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మీదేవమ్మ, నిహారిక, వైద్య సిబ్బంది, గంధోడివారిపల్లి, కొక్కంటి తదితర గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఆహారం, పరిశుభ్రత, బాలల సర్వతోముఖ అభివృద్ధిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో బీజేపీ మండల నాయకుల

**అమడగూరు జూన్ 5 మనం న్యూస్ :** మండల.పరిధిలో తుమ్మల గ్రామపంచాయతీ సచివాలయంలో నిర్వహించిన "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలు దేశంలోని ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కారణంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు దేశాయి జయ చంద్ర రెడ్డి, ఇందుకూరి సురేందర్ రెడ్డి, అమడగూరు మండల అధ్యక్షులు వేమనారాయణ, అమడగూరు బిజెవైఎం అధ్యక్షుడు హరీష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, మండల ఎంపీడీవో, ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణే భావితరాల భద్రత : ఎమ్మెల్యే కందికుంట

**కదిరి,జూన్ 05 మనంన్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ, మొక్కల నాటకం కార్యక్రమంలో ఎమ్మెల్యే పిలుపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కదిరిలో గౌరవ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మొక్కల నాటకం, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, అలాగే ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సూచనలతో మొక్కలు నాటడం, కాలుష్యాన్ని తగ్గించడం కోసం ప్రజలు ముందుకు రావాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన విధంగా సైకిల్ వినియోగాన్ని పెంచడం ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని తెలిపారు. కష్టం వచ్చినప్పుడే సుఖం విలువ తెలుస్తుంది. మనం సైకిల్ తొక్కినప్పుడు కలిగిన శ్రమ తర్వాత లభించే ప్రశాంతత ఎంత గొప్పదో అనుభవిస్తాం. అలాగే ఈరోజు నాటిన మొక్కలు రేపు చెట్లుగా ఎదిగి ఇచ్చే నీడ, స్వచ్ఛమైన గాలి, ప్రశాంతతను అనుభవించినప్పుడు వాటి విలువ తెలుస్తుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. కదిరి పట్టణంలో ఇకపై కొత్తగా ఇల్లు నిర్మించేవారు తప్పనిసరిగా కనీసం ఒక సంవత్సరం వయస్సు ఉన్న చెట్టును నాటిన తర్వాతే ప్లాన్ అనుమతులు ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని తెలిపారు. అలాగే కొత్త లేఅవుట్లలో ఎన్ని ప్లాట్లు ఉంటే అంతే సంఖ్యలో చెట్లు నాటే విధంగా నిబంధనలు తీసుకురావాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయాలు ఎవరినీ ఇబ్బంది పెట్టడానికి కాదని, మన పట్టణాన్ని, పర్యావరణాన్ని, భావితరాల భవిష్యత్తును కాపాడేందుకే అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు, మెరుగైన జీవన ప్రమాణాలతో భవిష్యత్ తరాలు జీవించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చివరగా కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజాదర్బార్' కార్యక్రమం

**– సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



**తనకల్లు మనం న్యూస్ :** మండలంలోని ముల్లోల్ల పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం దిగువతొట్లి పల్లి గ్రామంలో సచివాలయం దగ్గర ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగింది. అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలను కలిసి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నాను. ప్రజలు సమర్పించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి మెజారిటీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. నీటి సమస్యల పై, కొత్త పింఛన్లు, కొన్ని రెవిన్యూ సమస్యలపై అర్జీలు వచ్చాయి. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించాను. ప్రజల చెంతకే పాలనను తీసుకువెళ్లడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సమస్యకు పరిష్కారం చూపే వరకు నా కృషి కొనసాగుతుంది కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ రమానాయక్, ఆర్ఐ అశోక్, టీడీపీ నేతలు మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి,బీగం శంకర్ నాయుడు,ఈశ్వర్ రెడ్డి, బడా కోటిరెడ్డి,తెలుగు యువత మండల అధ్యక్షులు కావిడి ప్రవీణ్ కుమార్,పీజీమల్లికార్జున,రమణయ్య, మహబూబ్ బాషా,బుగుడే గోవిందు,పీజీ మల్లికార్జున,జనసేన అమర్,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మొక్కును తీర్చిన భక్తులు

**–లక్ష్మీదేవి నారాయణప్ప దంపతుల ఉదార స్వభావ వితరణ.**
**–సర్వంగ సుందరంగా ఆలయ ముఖద్వారం.**
**–భక్తులు సేవా దృక్పథంను ప్రశంసించిన గ్రామస్తులు.**



**కుందుర్పి జూన్ 5 మనం న్యూస్ :** కుందుర్పిలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పెనుగొండ ,గ్రామానికి చెందిన భక్తురాలు,కె, లక్ష్మీదేవి తన భర్త నారాయణప్పతో కలిసి ఇటీవల ఆలయ ధర్మకర్త , పెద్దలుకు రూ. 4,00,000లు లక్షల విరాళం అందించారు. ఈ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి మొక్కుకున్న మేరకు తమ సమస్య పరిష్కారం కావడంతో ఆ కృతజ్ఞతతోభక్తి ప్రపత్తులతో ఈ ఆర్థిక సహాయం చేశామని లక్ష్మీదేవి తెలిపారు. ఆర్థిక వితరణతో సుందరంగా నిర్మించిన ఆలయ ముఖద్వారం ద్వారా ఆమె ఉదార స్వభావం మరోసారి చాటుకున్నారు. భక్తులుకు ఆలయంలోకీ స్వాగతం పలికే రంగుల ముఖద్వారం గోపురం, ప్రధాన గేట్ తలుపులుకు ఓం,నామం , చిహ్నాలతో కూడిన సువర్ణ గేట్ వితరణ దాతలు నామాలు కె, లక్ష్మీనారాయణప్ప భక్తులు ను విశేషంగా ఆకట్టుకుంది. దింతో ముఖద్వారం పనులు పూర్తయ్యాయడంతో ఆలయంకు గొప్ప ప్రాధాన్యత సంతరించుకుంది. ఈనేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు దంపతుల సేవ దృక్పథంను ఈ సందర్భంగా అభినందించి కొనియాడారు. ఏదిఏమైనా భవిష్యత్తులో భక్తులు సహాయం చేయడానికి ముందుకు వేస్తే మరింత ఈ ఆలయం అభివృద్ధి దిశగా మందుకు పయనిస్తోందని గ్రామస్తులు కోరారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా 3 వేల సీడ్ బాల్స్ చల్లింపు




**నల్లచెరువు జూన్ 05 మనం న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఓరువాయి గ్రామపంచాయతీ పరిధిలోని పర్తి గుట్ట వద్ద 3 వేల సీడ్ బాల్స్ చల్లి మొక్కలు నాటారు.సోషియల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో అమలవుతున్న ఉమ్మడి వనరుల పునరుద్ధరణ, జీవవైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కమ్యూనిటీ ఆర్గనైజర్ బి. విశ్వేశ్వర మాట్లాడుతూ ఓరువాయి ఉమ్మడి వనరుల ప్రాంతంలో 50 హెక్టార్ల విస్తీర్ణాన్ని నమూనా ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పచ్చదనం పెంపొందించేందుకు గడ్డి విత్తనాలు చల్లడం, సీడ్ బాల్స్ విసరడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సీతాఫలం, రేగి, చింత, గోరింట, బ్రహ్మజెముడు, మల్బరీ, కూర పనస, ఈత తదితర మొక్కలను నాటనున్నట్లు చెప్పారు.ఉమ్మడి వనరుల అభివృద్ధి ద్వారా జీవవైవిధ్య పరిరక్షణతో పాటు గ్రామీణుల జీవనోపాధులు మెరుగుపడతాయని వివరించారు. కొండ ప్రాంతాలను అగ్నిప్రమాదాల నుంచి కాపాడేందుకు కామన్ ల్యాండ్ డెవలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటప్ప, భాస్కర్, సీఆర్పీ గంగులప్ప, కమిటీ సభ్యులు, గ్రామస్థులు, వంద మందికి పైగా ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**తనకల్లు, జూన్ 05మనంన్యూస్:** మన భారత ప్రధాని సూచనలు మేరకు ప్రతీ ఒక్కరం 'ఏక్ పేడ్ మా కె నామ్' (అమ్మ పేరు ఒక మొక్కలి) నాటుదాం అనే కార్యక్రమాన్ని మండలంలోని కోటపల్లి పంచాయతీ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముఖ్యం అతిధిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బాబు రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రముఖ్ సభ్యులు సురేంద్ర సహ ప్రముఖ జయచంద్ర, జానకిరామ్, రమేష్ నాయక్, చంద్ర, మధు, గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యానికి పునాది.. పర్యావరణ పరిరక్షణే

**-మొక్కలు నాటుదాం.. పచ్చని భవిష్యత్తుకు బాటలు వేద్దాం**
**----ఎనమలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు గాయత్రి, వైష్ణవి**



**పుట్టపర్తి రూరల్, జూన్ 5:**
ప్రజలు తమ ఆరోగ్యాన్ని ఎంతగానో కాపాడుకుంటారో, అంతే బాధ్యతతో పర్యావరణాన్ని కూడా పరిరక్షించుకోవాలని ఎనమలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు గాయత్రి, వైష్ణవి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఆసుపత్రి ఆవరణలో సిబ్బందితో కలిసి వారు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం వల్ల గాలి, నీరు కలుషితమై ప్రజా ఆరోగ్యం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, కాలుష్య నివారణ చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.
కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో వేప, నేరేడు, ఉసిరి, జామ వంటి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివరాం, పీహెచ్ఎన్ రంగమ్మ, ఏఎన్ఎంలు రాధ, పుష్ప, కార్యాలయ సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా స్కూల్ నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

**- అధిక ఫీజులు దోపిడీ చేస్తున్నటువంటి నారాయణ విద్యాసంస్థలును తక్షణమే సీజ్ చేయాలి**
**-నారాయణ సంస్థల (జి.ఎం) పై క్రిమినల్ కేసులో నమోదు చేయాలి**
**- పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు నారాయణ పాఠశాల దగ్గర ధర్నా**




**గుత్తి జూన్ 05( మనం న్యూస్ ):** గుంతకల్లు ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు గుంతకల్లు పట్టణంలోని నారాయణ విద్యాసంస్థల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేని నారాయణ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని. అదేవిధంగా విచ్చలవిడిగా అకాడమిక ప్రారంభం కాకుండా ముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యాసంస్థల్లోనే పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ అమ్మకాన్ని తక్షణమే ఆపాలని. ఇలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు సేకరిస్తూ ఫీజుల దోపిడీలను చేస్తూ విద్యా సంస్థలను పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో అమ్ముతున్నటువంటి నారాయణ విద్యా సంస్థలపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని.ఆ యొక్క పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేసి ఆ యొక్క పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు గా డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలోన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్ పి.డి.ఎస్.యు పట్టణ నాయకులు సాయి,ప్రశాంత్, ఫిరోజ్,సంతోష్, రహిమాన్, సందీప్,నురు,సాయి, ధరమ్, తదితర నాయకులు పాల్గొనడం

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**
**-నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**
**-ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గోరంట్లలో మొక్కలు నాటిన కలెక్టర్**



**గోరంట్ల, జూన్ 5 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోరంట్ల ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, సిబ్బందితో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు హరిత వాతావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతాభావం పెంపొందించడంతో పాటు సంక్షేమ వసతి గృహాలను పచ్చదనంతో నిండిన ఆధునిక వసతి గృహాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పర్యావరణ పరిరక్షణ నేటి తరానికి మాత్రమే కాకుండా భావితరాల భవిష్యత్తుకు కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి కొరత వంటి సమస్యలకు చెట్ల నరికివేత ప్రధాన కారణమని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమాలు కేవలం ఒక రోజు కార్యక్రమాలుగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని చెప్పారు. విద్యార్థులు ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతను పెంపొందించుకుని తమ ఇళ్లలో, పాఠశాలల్లో, వసతి గృహాల్లో మొక్కలను పెంచాలని కోరారు.సంక్షేమ వసతి గృహాలను పచ్చదనంతో నింపి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "ఒక్కో విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షిస్తే భవిష్యత్తులో మరింత హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి జి. రెడ్డి బాలాజీ, జిల్లా షెడ్యూల్డ్ తెగల సంక్షేమ అధికారి మోహనరావ్ డ్వామా పీడీ విజయ్ ప్రసాద్, ఏపీ డి శివానంద నాయక్,ఇతర జిల్లా అధికారులు, స్థానిక ఎంపీడీవో కమలాబాయి, స్థానిక పంచాయతీ అధికారులు,సిబ్బంది హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్క్రాప్ థీమ్ పార్కులో సామూహిక వాల్ ఆర్ట్ పెయింటింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 05:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందూపురం పురపాలక సంఘం పరిధిలోని చౌడేశ్వరి కాలనీ నందు ఒక వినూత్నమైన స్క్రాప్ థీమ్ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఈ పార్కు అభివృద్ధిలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు కమ్యూనిటీ వాల్ ఆర్ట్ పెయింటింగ్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలను, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేశారు. దాదాపు 400 మందికి పైగా మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా తరలివచ్చి, పర్యావరణంపై తమకున్న ఆలోచనలను, అద్భుతమైన అభిప్రాయాలను పార్కు గోడలపై రంగురంగుల చిత్రాల రూపంలో తీర్చిదిద్దారు.జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రతి ఒక్క పిల్లవాడితో మాట్లాడుతూ వారు వేస్తున్న చిత్రాల వెనుక ఉన్న కాన్సెప్ట్‌ను అడిగి





తెలుసుకున్నారు. చిన్నారులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు.పర్యావరణ పరిరక్షణకు వారు చూపిన చొరవను మరియు ఈ వినూత్న కాన్సెప్ట్‌ను అభినందిస్తూ తీవ్ర సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున,మెప్మా పిడి నాగరాజు, శాసనసభ్యుల ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మున్సిపల్ అధికారులు,ా సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం పచ్చిని చెట్లను నాటుదాం

## -ఏపీ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గాజుల ఆదెప్ప

కుందుర్పి జూన్ 5 మనంన్యూస్: సమాజంలో ప్రకృతిని, పర్యావరణాన్ని కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ కాపాడుకుందామని, పచ్చని చెట్లు ప్రతి ఒక్కరు నాటి పరి రక్షించే బాధ్యత అందరపైనా కలదని, కుందుర్పి మండలాన్ని హరితవనంగా తీర్చిదిద్దాలని, ఆదిశగా మనమందరం ముందుకు పయనించాలని ఏపీ సమాచార హక్కు చట్టం కమిషనర్, గాజుల, ఆదెప్ప ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని, స్థానిక సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్, విలువలు బడులు సంయుక్తంగా వీరు ఆధ్వర్యంలో పదివేలు పచ్చని మొక్కలు నాటే బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పచ్చని మొక్కలను ఆర్టిఐ కమిషనర్ చేతుల మీదగా పచ్చని మొక్కలును నాటి ప్రారంభించారు. తొలత స్థానిక రామస్వామి దేవాలయంలో రావి చెట్టుకు పూజ చేసి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రమైన కుందుర్పి లో ప్రపంచ పర్యావరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రామస్వామి దేవాలయం నుంచి ప్రధాన రహదారుల గుండా స్థానిక వైద్యశాల వరకు ర్యాలీ ప్రదర్శన కొనసాగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో చెట్టు లేకపోతే ప్రాణవాయువు లోటు ఏర్పడు తుందన్నారు. చెట్లను అధికంగా నరకడం వల్ల వాతావరణంలో భూతాపానికి చేటు ఏర్పడుతుందని వివరించారు. 2020లో కరోనా మహమ్మరి వ్యాధి ప్రబలి జనులకు ప్రాణవాయువు సకాలంలో లభ్యం కాక ఎంతోమంది తనను చెల్లించారన్నారు. తద్వారా పచ్చని చెట్లు పెంచడం వల్ల పచ్చని చెట్లు సిఓటును గ్రహించి, మనకు కార్బన్డయాక్సైడ్ ను చేరవేస్తుందని గుర్తు చేశారు. నీ గదిలో మాత్రమే ఏసి పెట్టుకుంటే చల్లగా ఉంటుందని, అదే నీ ఇంట ముందు ఒక చెట్టు మొక్కను నాటి చూడు నీ ఇల్లు మొత్తం చల్లగా మారుతుందని పేర్కొన్నారు. మన గ్రామాన్ని పరిశు భ్రంగా పచ్చగా అభివృద్ధి తీర్చిదిద్దడమే మనందరి బాధ్యత అని ఆదిశగా పయనించాలని వారు పిలుపునిచ్చారు. మన భవిష్యత్తుకు మన గ్రామం మన గర్వం అందరూ ఈ కార్యక్రమంలో రండి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాజ క్రాంతి చార్టెడ్ వ్యవస్థాపకుడు, గాయకుడు లెనిన్, ఆ ట్రస్ట్ సభ్యులు, విలువల బడుల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల తాసిల్దార్ ,ఓబులేసు, ఎంపీడీవో, లక్ష్మి శంకర్ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వైద్య శాఖ అధికారులు, తరుణ్, ఉపాధ్యాయులు,యం,ఇ,ఓలు తిప్పేస్వామి, లక్ష్మీదేవి ఐకెపి అధికారులు, పోలీసు అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సేవ చేయడమే లక్ష్యం... సబినా భాగస్వామ్యంతో మారెమ్మ దేవి ట్రస్ట్ మానవతా కార్యక్రమం

### -12 మంది వృద్ధులకు ఉచిత కంటి అద్దాల పంపిణీకి ఆర్థిక సహాయం

**గోరంట్ల, జూన్ 5మనం న్యూస్ :** గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లిలోని శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో మానవతా సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోరంట్లకు చెందిన ఉపాధ్యాయురాలు షబానా పాల్గొని సేవా స్పూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పేద మరియు వృద్ధులకు సహాయపడే లక్ష్యంతో 12 మంది వృద్ధులకు ఉచిత కంటి అద్దాల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ బి. దేవిరాజు స్వామి మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. వృద్ధులకు సరైన సమయంలో కంటి అద్దాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని




పేర్కొన్నారు. ఉపాధ్యాయురాలు షబానా మాట్లాడుతూ, సేవ చేయడం ద్వారా లభించే ఆనందం అమూల్యమైందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజ సేవను కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర్, రామ్మోహన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# తూము కుంటలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**హిందూపురం రూరల్ (మనం న్యూస్) జూన్ 05.**
శ్రీ సత్యసాయి జిల్లా పంచాయతీ అధికారిని ఉత్తర్వులు మేరకు,హిందూపురం శాసనసభ్యులు పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ప్రత్యేక ఆదేశాలతో సూర్య ఫౌండేషన్. స్థానిక సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో హిందూపూర్ రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు. అధికారుల సమక్షంలో తూముకుంట పంచాయతీ కార్యాలయం ప్రాంగణము ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద శ్రీ సూర్య పౌండడేషన్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొక్కల భద్రత కు సూర్య పౌండడేషన్ వారి సౌజన్యం తో ఇనుప కంచెలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కించరాయప్ప డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్. మాజీ సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప. ఎంపీటీసీ షేక్ షమీం సూర్య పౌండడేషన్ సీసీవో మాణిక్ పటేల్, ఆర్గనైజర్ వేణు గోపాల్. సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ పెద్దలు చిన్న వీరప్ప, నాగరాజు ముద్దుకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పంచాయతీ కార్యాలయ ఆవరణం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ సమీప ప్రాంతాలలో వివిధ రకాల మొక్కలు నాటారు. జరిగిన కార్యక్రమంలో సూర్య పౌండేషన్ సి సి ఓ




మాణిక్ పటేల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తమ సంస్థ తరపునవివిధ రకాల సేవ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని అందులోభాగంగానే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి వాటిని పెంచి పోషిస్తే అవి భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తొలి దశలో నాటే మొక్కలకు వాటి రక్షణ కోసం మొదటిసారి ఇనుప కంచెలు అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తు లో మొక్కలు పెంచి పోషించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.